17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
శుక్రవారం | 03 మే 2024 | పేజీలు 18

జగన్‌ను నమ్మితే నట్టేట మునిగినట్టే...

## మాట తప్పితే
# ఓటేయద్దని చెప్పిన జగన్...

### ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓటు అడుగుతారు...

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్**

వైసిపి మేనిఫెస్టో భగవద్గీత.. ఖురాన్.. బైబిల్ కంటే పవిత్రమైనదని చెబుతూ... ఏ ఒక్క హామీ అమలు చేయకపోయినా తనకు ఓటు వేయొద్దని 2019 ఎన్నికలకు వచ్చిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓటు అడుగుతారని టిడిపి రాష్ట్ర



కార్యదర్శి, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్ సూటిగా ప్రశ్నించారు. గురువారం స్థానిక అర్బన్ బ్యాంకులో ఏర్పాటు

మిగతా 02



## సైకో పోవాలంటే సైకిల్ రావాలి

# చంద్రబాబు పాలన
## రాష్ట్ర ప్రజల ఆలన

- రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రావాలి
- పల్లె, పల్లె ప్రచారంలో : జేసీ అస్మిత్ రెడ్డి

చంద్రబాబు పాలన రాష్ట్ర ప్రజల ఆలనా అంటూ తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని యాడికి మండలంలో పుప్పాల, నగరూరు, వేములపాడు గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి, కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీ అస్మిత్ రెడ్డి రాకతో యువత, చిన్నారులు మ్యానిఫెస్టో ప్లకార్డులు, జనసేన టిడిపి జెండాలతో, బాణా సంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రతి పల్లెలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**తాడిపత్రి మేజర్ న్యూస్ :**

అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు 3వేల నిరుద్యోగ భృతి కింద అందిస్తాం అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా నెలకి రూ. 1500 వందల రూపాయలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు ఉచితం, అన్నదాత కింద రైతులకు రూ.20 వేలు,జయహో

మిగతా 8

షెడ్డులో ఓపి నిర్వహణపై రోగుల తీవ్ర అసహనం

కనీస వసతులు లేకుండా నిర్వహణ

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# ఓపి కోసం పాట్లు



తాము షెడ్డులో పనిచేయలేమంటూ జిఎన్ఎమ్ లు నిరసన

మరోసారి అధికారుల నిర్లక్ష్యం బట్టబయలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజుకు వసతుల కల్పన అత్యంత దుర్భరంగా మారుతుంది. దీనికి మరో కారణం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల ఓపి కోసం ప్రత్యేకంగా ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అది పూర్తిగా షెడ్డును తలపిస్తుండడంతో ఓపి కోసం వచ్చేవారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత తాళలేక కళ్ళు తిరిగి పడిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న జిఎన్ఎమ్ లు గత రెండు రోజులుగా దాదాపుగా పదిమంది కళ్ళు తిరిగి పడిపోయామని తాము అక్కడ విధులు నిర్వహించలేమని అధికారులకు తెగేసి చెప్పారు. తీవ్ర అవస్థలు పడుతుంటే ఇక్కడ విధులు ఎలా నిర్వహించాలని అధికారులకు తేల్చేసి చెప్పారు. తాము విధులు నిర్వహించేది లేదని అత్యంత ఘోరమైన పరిస్థితి ఉంటే విధులు నిర్వహించమని

మిగతా 3లో



తమ కుటుంబం ఇచ్చిన మాటకు

# కట్టుబడి ఉంటుంది

పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

**పరిటాల కుటుంబం మాట ఇస్తే దానిపై నిలబడుతుంది**

**ప్రకాష్ రెడ్డి మాట తప్పాడు కాబట్టే.. ఈ స్థితిలో ఉన్నాడు**

**వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు**

**మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** పరిటాల కుటుంబం ఏదైనా మాట ఇచ్చే ముందు ఆలోచిస్తుంది కానీ.. మాట ఇచ్చాక వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో, అలాగే వెంకటాపురంలో

మిగతా 8లో



డబ్బు కలకలం

# రూ. 2వేల కోట్లు నగదు పట్టివేత

**కొచ్చి నుంచి హైదరాబాదుకు వెళ్తున్న నగదు**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి మండలంలో గజరాంపల్లి గ్రామ సమీపాన హైదరాబాదుకు కంటైనర్లలో వెళ్తున్న రెండు వేల కోట్లు నగదు పట్టివేత కలకలం రేపింది. గజరాంపల్లి గ్రామం వద్ద సీఐ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీసు స్టిక్కర్ వేసుకొని వస్తున్న కంటైనర్లను ఆపారు. విచారించగా కేరళ రాష్ట్రం కొచ్చి నుంచి నాలుగు కంటైనర్లలో రూ. 2వేల కోట్ల నగదుతో హైదరాబాదుకు వెళ్తున్నట్లు తెలిసింది. పెద్ద మొత్తంలో నగదు పట్టివేత మండలంలో ఎంతో కలకలం

మిగతా 2లో



ధర్మవరంలో సినీనటి నమితకు

# బ్రహ్మరథం

**ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోసం రోడ్ షో**

సత్య కుమార్ విజయంతోనే అభివృద్ధి సాధ్యం : నమిత

08

ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న

# నాయకుడు మన జగనన్న

## హీరాపురం ఫయాజ్ బాష

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న నాయకుడు మన జగనన్న అంటూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష అంటూ పట్టణంలోని ఉమాదేవి హాస్పిటల్, శాస్త్రినగర్, పుట్లూరు రోడ్డు, వడ్లపాలెం పరిసర



ప్రాంతాల్లో గురువారం వైఎస్ఆర్సిపి గెలిపె లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ప్రచా రంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. వైయస్సార్సీపి పథకాల లబ్దిని ప్రజలకు వివరించారు. ప్రజలకు సుపరి పాలనను వారి గడప వద్దకే అందించే దిశగా గ్రామ సచివాల యాలను ఏర్పాటు చేయడమే కాకుండా, పాలనతో పాటు వైద్యాన్ని

మిగతా 8లో

## ఆలయానికి నిత్యవసరాల వితరణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో సోముల దొడ్డి పంచాయతీ నవయుగ కాలనీ పెద్దమ్మ గుడి అనంతపురం పెద్దమ్మవారికి వడి బియ్యము అలాగే ఒక రోజుకు అన్నదానము కార్యక్రమమునకు నిత్యవసర వస్తువులను ఒక బియ్యం పాకెట్ తో పాటు 29 రకాల వస్తువులను రూ.2500 నగదును నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మలమురళి గురువారం అందించారు. ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు శ్రీనివాసులు వారి తండ్రి కె. ప్రభు ప్రసాద్, విశ్రాంత డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ 78వ పుట్టినరోజు సందర్భంగా గుడిలో జరుగు నిత్య అన్నదానం కార్యక్రమానికి ట్రస్ట్ తరఫున నిత్యవసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు జి రాజు, కాలనీవాసులు భారతి, వరలక్ష్మి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి, జేఈఈ, నీట్ ఉచిత శిక్షణకు 39 మంది విద్యార్థుల ఎంపిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఇంటర్మీడియట్ తో పాటు ఐఐటీ –జేఈఈ, నీట్ శిక్షణ కోసం నిర్వహించిన ఐఐటీ –నీట్ అకాడమీ ప్రవేశ పరీక్ష లో అనంతపురము, సత్యసాయి జిల్లా లలోని అంబేద్కర్ గురుకులాల నుండి మొత్తం 39 విద్యార్థులు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లాల డిసీఓ అంగడి మురళీ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలా ఎంపిక అయిన విద్యార్థులను చిన్నటేకూరు, అడవి తెక్కలపాడు, ఈడుపుగల్లు ఐఐటీ , ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నీట్ అకాడామీలలో 2 సంవత్సరాలలో ఇంటర్ తో పాటు ఐఐటీ –జేఈఈ, నీట్ ఉచితశిక్షణ,రెసిడెన్షియల్ విధానంలో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికయిన విద్యార్థులలో కురుగుంట గురుకులం నుండి 15 మంది, ఉరవకొండ గురుకులం నుండి 5 మంది,కణేకల్ నుండి 4, బి.పప్పూరు గురుకులం నుండి 5, రోళ్ల నుండి 3, మలుగూరు నుండి 3 , గుత్తి గురుకులం నుండి 2 , హిందూపూర్ గురుకులం నుండి 2 ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాల ఐఐటీ –నీట్ అకాడమీ నుండి 76 మంది విద్యార్థులకు గాను 73 మంది ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిఫై అయ్యారని ఆయన తెలిపారు. ఎందుకు సహకరించిన విద్యార్థులకు, గురుకుల ప్రిన్సిపాల్, టీచర్‌లకు అభినందనలు తెలిపారు.

## 29, 30వ వార్డులలో ప్రచారం నిర్వహించిన గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుంతకల్లు పట్టణం 29, 30వ వార్డులలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం వార్డులలో తిరిగి రాబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తు పైన ఓటు వేసి చంద్రబాబుని అఖండ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా అంబిక లక్ష్మీనారాయణను గెలిపించాలని వార్డు సభ్యులను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ ఓసి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మాట తప్పితే ఓటేయద్దని చెప్పిన జగన్...

▸▸ మొదటి పేజీ తరువాయి

చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యపాన నిషేధం చేస్తానన్న ముఖ్యమంత్రి మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది వాస్తవ కాదా... ప్రత్యేక హోదాతో ఉద్యోగాల విప్లవం అన్న సీఎం ప్రత్యేక హోదా తీసుకొచ్చారా.. ఎన్ని జాబ్ క్యాలెండర్లు విడుదల చేశారు. 23 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఏమయింది.. చిన్న సన్న కారు రైతులకు ఉచితంగా బోర్లు వేయించారా.. కరెంటు చార్జీలు తగ్గిస్తామని తొమ్మిది సార్లు పెంచిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డిది అన్నారు. నియోజకవర్గానికి ఒక అనాధాశ్రమం..నియోజకవర్గానికి ఒక కోల్డ్ స్టోరేజ్.. నియోజకవర్గానికి ఒక గోడౌన్.. నిర్మించారా.. పేదల సొంతింటి కల సాకారం చేశారా.. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏమైంది.. 4000 కోట్లతో విపత్తు స్థిరీకరణ నిధి ఏమైనట్టు.. 2021లోపు రైల్వే జోన్, పోలవరం పూర్తి చేశారా.. సచివాలయ ఉద్యోగాలు కాకుండా 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ ఎంతవరకు చేశారని జేఎల్ మురళీధర్ నిలదీశారు.

### పథకాల కటింగ్ మాస్టర్ సీఎం జగన్..

కొత్త పథకాలను అమలు చేయడం కథ దేవుడెరుగు.. టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా కట్ చేసిన కటింగ్ మాస్టర్ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కట్.. పిజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కట్.. అన్నా క్యాంటీన్లో భోజనం కట్.. నూలు సబ్సిడీ కట్.. కరెంట్ మొగ్గాలకు, దోబి ఘాట్లకు కరెంటు సబ్సిడీ కట్. మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ, వల కొనుగోలుపై సబ్సిడీ కట్ చేశారు. మత్స్యకారులకు మట్టి హక్కులు.. వడ్డెరలకు రాతి పై హక్కులు.. రజకులకు చెరువుల హక్కులు, యాదవులకు గడ్డిపై హక్కులు, గిరిజనులకు కలపపై హక్కులు, రైతులకు బంగారు రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి రుణాలు కట్, విద్యోన్నతి కట్ నిరుద్యోగ భృతి సంక్రాంతి, రంజాన్ క్రిస్మస్ కానుకలు కట్, డ్రిప్ ఇరిగేషన్ పై సబ్సిడీ కట్, ఇక వెయ్యి అడుగుల స్క్వేర్ ఫీట్ మూడు చక్రాల వాహనం కరెంట్ బిల్ పేరిట మిగిలిన సంక్షేమ పథకాల లబ్ధికట్. ఇలా ఏ పథకం చూసిన కటింగ్లు రద్దులే తప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. మరి హామీలను అమలు చేయలేని జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తే రాష్ట్రాన్ని నట్టేట ముంచినట్టే అవుతుందన్నారు.

### జనసేన, టిడిపి ఆధ్వర్యంలో

## దగ్గుపాటి ప్రసాద్ ప్రచారం

### 9, 10వ డివిజన్‌లో హోరెత్తించిన జనసేన నాయకులు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గం కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి వరుణ్ ఆదేశాలతో జనసేన నాయకులు టిడిపి శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం నగరంలోని 9,10 డివిజన్ల లో పదవ డివిజన్ ఇంచార్జ్ ముప్పూరి కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ హాజరు కాగా జనసేన ఆధ్వర్యంలో ఘనంగా శాలువా లతో జనసేన జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, యువ



నాయకులు పవనిజం రాజు, క్రాంతి లు సన్మానించారు. అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలు దగ్గుపాటి ప్రసాద్ వెంట నడుస్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ... కూటమి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, నాయకులు శ్రీరామ్, ఎంవి శ్రీనివాస్, హిద్దూ, సల్మాన్, పెండ్లిమర్రి శ్రీనివాసులు, నజీమ్, వంశీ, కిరణ్, ఆటో రామాంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2వేల కోట్లు నగదు పట్టివేత

▸▸ మొదటి పేజీ తరువాయి

సృష్టించింది. ఈ వార్త క్షణాల్లో వ్యాపించింది. స్థానికులు సైతం అక్కడికి పెద్దఎత్తున చేరుకుంటుండడంతో పోలీసులు వారిని అదుపు చేశారు. సీఐ రాజశేఖర్ రెడ్డి ఆదాయ పన్నుశాఖ, గుంతకల్లు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డికి సమాచారం చేరవేశారు. దీంతో ఆదాయ పన్నుశాఖ అసిస్టెంట్ కమిషనర్ నళిని, గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. కేరళ రాష్ట్రం నుంచి ఫెడరల్ బ్యాంక్ ద్వారా రూ. వెయ్యి కోట్లు, కొచ్చి నుంచి ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా రూ.500లు కోట్లు, ఐడీబీఐ బ్యాంకు ద్వారా రూ.500కోట్లు హైదరాబాదులోని ఆర్బీఐ బ్యాంకుకు వెళ్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అవసరమైన రికార్డులను స్వీకరించి కంటైనర్లను యథావిధిగా హైదరాబాదుకు పంపించారు.

## తెలుగుదేశం పార్టీలోకి 30రజకుల కుటుంబాలు చేరిక



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని భాగ్యనగర్ రజక సంఘం అధ్యక్షులు మల్లయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కి చెందిన 30 కుటుంబాల రజకులు నారాయణస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కంబగిరి రాము, కళ్యాణ్ బాబు , చక్రవర్తి, సుధాకర్, చిన్న, చంద్ర, ఆంజనేయులు, ఆనంద్, చలపతి, గంగరాజు, గణపతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినుల ప్రతిభ





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినులు మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో బెలుగుప్ప గ్రామానికి చెందిన బోయ శివయ్య కూతురు హర్షిని, మరియు బోయ జయకృష్ణ కూతురు బోయ లహరి అనంతపురం జిల్లాలో ఇద్దరు విద్యార్థినులు 20వ ర్యాంకు అనగా ఒకటే ర్యాంకు సాధించి సీట్లు సంపాదించారని కస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. కస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ మునుముందు ఇలాంటి విజయాలను, ర్యాంకులను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## జయలక్ష్మి హఠాన్మరణం బాధాకరం...

### కుటుంబాన్ని పరామర్శించిన జనసేన అధ్యక్షులు అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జనసేన పార్టీ నాయకులు కలిమిశెట్టి సుధీర్ మాతృమూర్తి జయలక్ష్మి గురువారం హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ ఆవేదన వ్యక్తం చేశారు. టి.సి.వరుణ్, టి.సి.రామకృష్ణ, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు జయలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కలిమిశెట్టి సుదీర్ కుటుంబానికి జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు కిరణ్ కుమార్, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, వల్లంశెట్టి వెంకటరమణ, నాయకులు హిద్దూ, దేవరాయల్, వంశీ, ఉదయ్, డీజే రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల బాంధవుడు చంద్రబాబునే

### - శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మహేంద్ర కళ్యాణమండపం నందు ముస్లిం సోదరులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, రాష్ట్ర మైనారిటీ సంఘం అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జితేంద్ర గౌడ్, పార్లమెంట్ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, ఉమ్మి సలీం, పత్తి హిమబిందు, ఆర్. పవన్ కుమార్ గౌడ్, కేసీ హరి, గడ్డ ఫకృద్దీన్ ముఖ్య అథిదులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుంది అందువల్ల ముస్లిం మైనార్టీ సోదరులకు అన్యాయం జరుగుతుందని అపోహలు వీడాలని ఇదివరకు కూడా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీ సోదరులకు ఎన్నో పథకాల అమలుపరిచారని వాటిలో ముఖ్యంగా రంజాన్ తోఫా చంద్రన్న సంక్రాంతి కానుక మసీదుల మరమ్మతులకు నిధులు సమకూర్చడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఇప్పుడు కూడా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ముస్లిం మైనార్టీ సోదరులు ఎన్నో రకాలుగా లాభపడతారని వక్తలు అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలబడాలని మీకు మేము అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రముఖులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ముస్లిం సోదరులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి మైనార్టీ సోదరులు అందరూ పాల్గొన్నారు.

# యువతా ఓటు విలువ తెలుసుకో..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్ కృష్ణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం పాతూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం కార్యాలయంలో ఇండియన్ రెడ్ గా సొసైటీ, ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అనంతపురం ఆధ్వర్యంలో ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ గా సొసైటీ కార్యదర్శి మోహన్ కృష్ణ, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని మాట్లాడుతూ యువతకు ఓటింగ్ సరళి ఓటు హక్కు వినియోగం అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నరు. ఎన్నికలలో ధన, వస్తు, ఇతరత్రాలకు ప్రలోభాలలకు గురి కాకుండా స్వచ్ఛందంగా నీతి నిజాయితీ నిబద్ధతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే యువతతో ఓటర్స్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శులు జి నందిత, కే. మహేంద్ర, పవన్, యస్.మంజుల , నేను యూకేంద్ర జాతీయ వాలంటీర్ , కురువ జయమారుతి ,కురబ .దివ్య తేజ రెడ్ క్రాస్ వాలంటీర్లు సాకే రాజా శ్రీను పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# డి. హీరేహల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గ్ డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో, రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో, డి. హీరేహాల్ ఎస్సై ఏ గురు ప్రసాద్ రెడ్డి మరియు సిబ్బంది కలిసి, డి. హీరేహాల్ మండలంలోని గ్రామాలైన కాదలూరు, దొడగట్ట గ్రామాలలో పోలీసులు మరియు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రధాన రహదారులలో మరియు ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాల పోలీసులు పాల్గొన్నారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి వివరాలు తెలిపారు.

# గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో సుబ్బరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని తగ్గుపర్తి, గంగవరం, అంకంపల్లి, దుద్దేకుంట గ్రామాలలో గురువారం గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా డి బి టి ద్వారా అర్హులైన లబ్ధిదారుల వివరాలను సంబంధిత వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా తెలుసుకొని గ్రామ సచివాలయాల శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే ఈ నెల ఒకటో తేదీ నుండి 1599 పెన్షన్లకు గాను 1359 పెన్షన్ల లబ్ధిదారులకు 84.99% డోర్ టు డోర్ ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. అలాగే డి బి టి పద్ధతి ద్వారా 4286 పెన్షన్లను లబ్ధిదారుల అకౌంట్లో నేరుగా జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# ఓపి కోసం పాట్లు

మొదటి పేజీ తరువాయి

తమపై ఒత్తిడి తేవడం సరికాదంటూ అధికారులను నిలదీశారు. అదేవిధంగా ఓపి అందిస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా మారింది. ఉదయం నుంచి రెండు గంటల వరకు విధులు నిర్వహించాలంటే కత్తి మీద సాములాగ మారింది అటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### అసలే ఉక్క పోత.. ఆపై ఎండ తీవ్రత

జిల్లాలో రోజురోజుకు ఎండ తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల ఏర్పాటు చేసిన ఓపి కేంద్రం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఎండ వేడిమి తాళలేక రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి వేచి ఉంటే తప్ప ఓపి టికెట్ అందే పరిస్థితి లేదంటూ వారు వాపోతున్నారు. సాధారణంగా ఏదైనా అంశానికి సంబంధించి వసతులు కల్పించే సమయంలో అధికారులు పూర్తి అవగాహన ప్రజల సౌకర్యాలను ఆధారంగా చేసుకుని వాటిని ఏర్పాటు చేస్తారు. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎవరి తీరు వారిదే. ఇక్కడ కల్పించే



వసతులు అటు రోగులకు కానీ ఇటు వైద్యులకు కానీ ఆసుపత్రికి వచ్చే వారికి గాని ఎలాంటి సౌకర్యం లేకుండా కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే వాటిని ఏర్పాటు చేసి తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారు. ఓపి కేంద్రం ఏర్పాటు చేసిన విధానం చూస్తే అత్యంత ఆశ్చర్యంగా ఉంటుంది. కేంద్రానికి మూడు వైపులా పూర్తిగా మూసేసి ఎలాంటి గాలి రాకుండా అదేదో స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా దానిని ఏర్పాటు చేశారు. ఉక్కపోతతో తీవ్ర అవస్థలు పడుతున్న కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. రోగులు వారి సహాయకుల బాధలు పట్టవా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పలు అంశాలను ఆధారంగా చేసుకొని వాటిలో వసతులు కల్పించాలని కోరుతున్నారు.

## కుందుర్పి మండల కేంద్రంలో

# వైసీపీకి భారీ షాక్

### ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టీడీపీలో చేరిన 52కుటుంబాలు

### మలయనూరు గ్రామం నుంచి 12 కుటుంబాలు టీడీపీలో చేరిక

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలో వైసీపీకి భారీ షాక్ ఇచ్చారు. ఆ పార్టీ కార్యకర్తలు కుందుర్పి మండలం మాలయనూరు గ్రామానికి చెందిన 12 కుటుంబాలు కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీ పార్టీకి



రాజీనామా చేసిన 52 కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. మహిళలు అధిక సంఖ్యలో పార్టీలోకి చేరారు.

**Format C-1**
**( For Candidate to Publish In News Papers, TV )**

Declaration about criminal cases

(As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 ( Public Interest Foundation and others Vs. Union of India and another )

01.Name and address of the Candidate: **AKULA RAGHAVENDRA S/o AKULA SREERAMULU , #12-2-20,ASHOK NAGAR, ANANTHAPURAU DISTICT.**

02. Name of Political Party: **JAI BHARAT NATIONAL PARTY**

**03. Name of Election:Election to the Legislative Assembly of Andhra Pradesh - 2024**

**04. Name of Constituency: 153 of ANANTAPUR URBAN Assembly Constituency**

**I, AKULA RAGHAVENDRA, S/o. Late AKULA RAGHAVENDRA , aged 37 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents**

| (A) Pending Criminal Cases | | | | |
|---|---|---|---|---|
| Sl.No. | Name of the Court | Case No. and Date | Status of Case | Section of Acts concerned and brief description of offence |
| 1 | 1ST Addl.JFCM Court Ananthapuramu. | CC NO.1120/2022 | Currently summons to accused are pending | U/S 188, 134, r/w 34 IPC |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABL E | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABL E | NOT APPLICABLE |
| (B) Details about cases of conviction for criminal cases | | | | |
| | Nill | Nill | Nill | Nill |

***In the case of election to council of states or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.**

**Sd/-AKULA RAGHAVENDRA**
**153 – ANANTHAPURAMU URBAN Assembly constituency**

**Format C-1**

**(for candidate to publish in Newspapers ,TV)**

**Declaration about criminal cases:**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate : **J.C.ASHMIT REDDY, D.No.15/1256, Sanjeeva Nagar, TADIPATRI-515411, Ananthapuramu District (A.P.)**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **Elections to ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY FROM 151-TADIPATRI**

*Name of Constituency : **151-TADIPATRI Assembly Constituency.**

I, **J.C.ASHMIT REDDY** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date (s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1 | Not Applicable | (FIR) Cr No. 405/2023 Tadipatri Town Police Station | U/s 188, 341, 353, r/w 34 IPC, 188: Disobedience to order duly promulgated by public servant, 341: Punishment for wrongful restraint, 353: Assault or criminal force to deter public servant from discharge of his duty, 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 2. | Not Applicable | (FIR) Cr No. 191/2023 Pedda Pappuru Police Station | 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 3. | Not Applicable | (FIR) Cr.No.4/2023 Anantapuram I Town PS | U/s 188,341 r/w 34 IPC 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 4. | PMLA Adjudicating Authority,New Delhi | FIR NO. ECIR/ HYZO / 33 / 2020 OA 685 / 2022 | 17 & 5, PMLA 2002 act Under the Prevention of Money Laundering Act.2002 1) Section 5: Attachment of property involved in money laundering 2) Section 17: Search and seized | Not Applicable | Not Applicable |
| 5 | PMLA Adjudicating Authority, New Delhi | FIR NO. ECIR/ HYZO / 33 / 2020 OA 1863 / 2022 PAO NO. 20 OF 2022 | 17 & 5, PMLA 2002 act Under the Prevention of Money Laundering Act.2002 1) Section 5: Attachment of property involved in money laundering 2) Section 17: Search and seized | Not Applicable | Not Applicable |
| 6 | Not Applicable | (FIR) Cr No.130/ 2023 PeddaPappuru Police Station | U/s 188,341 r/w 34 IPC 188: Disobedience to order duly promulgated by public servant 341: Punishment for wrongful restraint 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 7 | Not Applicable | (FIR) Cr No.378/ 2022 Tadipatri Town Police Station | U/s. 147,148,307,506 r/w 149 IPC 147: Punishment for rioting 148: Rioting, armed with deadly weapons 307:Punishment for attempt to murder 506:Punishment for criminal intimidation 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object | Not Applicable | Not Applicable |
| 8 | Not Applicable | (FIR) Cr No. 850/ 2020 Tadipatri Town Police Station | U/s 47,148,506,307427 r/w 149 IPC, 3(1)(r), 3(1)(s), 3(2)(v) of SC/ST POA Act 147: Punishment for rioting, 148: Rioting, armed with deadly weapons, 506:Punishment for criminal intimidation 307:Punishment for attempt to murder 427: Mischief causing damage to the amount of fifty rupees 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object 3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s): punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place | Not Applicable | Not Applicable |

తరువాయి భాగం 5 పేజీలో

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 9 | Not Applicable | (FIR) Cr No.849/ 2020 Tadipatri Town Police Station | U/s 147,148,506,307 r/w 149 IPC, 3(1)(r), 3(1)(s), 3(2)(v) of SC/ST POA Act 147: Punishment for rioting, 148: Rioting, armed with deadly weapons, 506: Punishment for criminal intimidation 307:Punishment for attempt to murder 149: Every member of unlawful assembly guilty of the offence committed in prosecution of the common object, 3(1)(r): criminalizes the intentional humiliation of a member of a Scheduled Caste or Scheduled Tribe in public by someone who is not a member of either caste. 3(1)(s): punishes abusing a member of a Scheduled Caste or Tribe by their caste name in a public place, 3(2)(v):increases the punishment for certain offenses under the Indian Penal Code (IPC). The purpose of clause (v) is to punish people who commit offenses against members of Scheduled Castes or Scheduled Tribes | Not Applicable | Not Applicable |
| 10 | Not Applicable | (FIR)Cr No. 719/ 2020 Tadipatri Town Police Station | U/s 188 IPC 188: Disobedience to order duly promulgated by public servant | Not Applicable | Not Applicable |
| 11 | Not Applicable | (FIR) Cr No. 615/ 2020 Tadipatri Town Police Station | U/s 188 IPC, 51(b) of Disaster Management act 2005 (188: Diso bedience to order duly promulgated by public servant, 51(b):Failure of an officer to perform the duty under the Act , without o lawful excuse, on conviction can be punishable Act) | Not Applicable | Not Applicable |
| 12 | Not Applicable | (FIR) Cr No. 545/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468,471, 120b r/w34 IPC & 179(2),182,190(2) of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating, 471:Using as genuine a forged document or lectronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention. | Not Applicable | Not Applicable |
| 13 | Special Court for Trail of Criminal Cases relating to Elected M.Ps and M.L.A, Vijayawada | (FIR) Cr No. 544/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468, 471, 120(B) r/w 34 IPC &179(2),182,190(2) of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 14 | Not Applicable | (FIR) Cr No.272/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intentio | Not Applicable | Not Applicable |
| 15 | Not Applicable | (FIR) Cr No. 271/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,471r/w 34 IPC 420: Cheating and dishonestly inducting delivery of property 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 16 | Not Applicable | (FIR) Cr No.270/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 17 | Not Applicable | (FIR)Cr No. 269/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |

తరువాయి భాగం 6 పేజీలో

| | | | | | |
|---|---|---|---|---|---|
| 18 | Not Applicable | (FIR)Cr No. 268/ 2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471 r/w 34 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 19 | Not Applicable | (FIR) Cr No. 172/ 2020 RIMS Kadapa Police Station | U/s 143, 341, 506, 188,269,285 r/w 34 IPC & 3EDA, 143: Puishment, 341: Punishment for wrongful restraint, 506:Punishment for criminal intimidation 188: Disobedience to order duly promulgated by a public servant 269:Negligent act likely to spread infection of disease dangerous to life. 285: Negligent conduct with respect to fire or combustible matter, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 20 | Not Applicable | (FIR) Cr No.142/ 2020 TallaPoddatur Police Station | U/s 353,506,188 r/w 34 IPC, 353: Assault or criminal force to deter public servant from discharge of his duty. 188: Disobedience to order duly promulgated by public servant 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 21 | Not Applicable | (FIR) Cr No.105/ 2020 Tadipatri Town Police Station | U/s.420,467,468,471,120b r/w 34 IPC & 179(1), 182, 190 of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 22 | Not Applicable | (FIR) Cr No.101/ 2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468, 471, 120 (B) r/w 34 IPC & 179, 182,190 of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property, 467:Forgery of valuable security, will, etc. 468: Forgery for purpose of cheating, 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 23 | Not Applicable | (FIR) Cr No.74/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179,182, 190 of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 24 | Not Applicable | (FIR) Cr No.73/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179,182, 190 of MV act, 420: Cheating and dishonestly inducting delivery of property, 467: Forgery of valuable security, will, etc., 471: Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 25 | Not Applicable | (FIR)Cr No.33/2020 Anantapuram One Town Police Station | U/s 420,467,471,120b r/w 34 IPC & 179, 182, 190(1) of MV act 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 471:Using as genuine a forged document or electronic record. 120b: a person who is a party to a criminal conspiracy to commit an offense, 34: Acts done by several persons in furtherance of common intention | Not Applicable | Not Applicable |
| 26 | Not Applicable | (FIR) Cr No.28/2020 Anantapuram One Town Police Station | U/s 420, 467, 468, 471, 472 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property, 467: Forgery of valuable security, will, etc. 468: Forgery for purpose of cheating, 471: Using as genuine a forged document or electronic record, 472: Making or possessing counterfeit seal, etc., with intent to commit forgery punishable under section 467. | Not Applicable | Not Applicable |

తరువాయి భాగం 7 పేజిలో

| | | | | | |
|---|---|---|---|---|---|
| 27 | Not Applicable | (FIR) Cr No.28/2020 Tadipatri Town Police Station | U/s 420, 467, 468, 471,472 IPC, 420: Cheating and dishonestly inducting delivery of property 467:Forgery of valuable security, will, etc. 468:Forgery for purpose of cheating 471:Using as genuine a forged document or electronic record 472: Making or possessing counterfeit seal, etc., with intent to commit forgery punishable under section 467. | Not Applicable | Not Applicable |
| 28 | Judicial First Class Magistrate Court, Tadipatri | (FIR) Cr No.123/ 2019 Tadipatri Town Police Station (Case was Quashed) | U/s 188,171-C 188: Disobedience to order duly promulgated by apublic servant. 171-C: Undue influence at elections | Not Applicable | Not Applicable |
| 29 | Judicial First Class Magistrate Court, Tadipatri | (FIR) Cr No.127/ 2019 Tadipatri Town Police Station (Case was Quashed) | U/s 341,188,171-H IPC r/w 34 IPC, 341: Punishment for wrongful restraint, 188: Disobedience to order duly promulgated by a public servant. 171-H:Illegal payments in connection with an election, 34: Several persons in furtherance of common intention (Quashed) | Not Applicable | Not Applicable |
| 30 | Not Applicable | (FIR) Cr No. 30/2017 Anantapuram Fourth Town Police Station | U/s. 188 IPC 188: Disobedience to order duly promulgated by public servant. | Not Applicable | Not Applicable |

Signature of Candidate
* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.
**Note:** (i) Details should be given separately for each in separate rows.
(ii) The matter in newspapers should be in font size of atleast 12.

Sd/- **J.C.ASHMIT REDDY,**
151-TADIPATRI Assembly Constituency.

# చెత్త శుద్ధి చేయలేని చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మనకు అవసరమా ?



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. ప్రధాన రహదారుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బస్టాండ్ వద్ద సులభ కాంప్లెక్స్ ను పరిశీలించారు. సులభ కాంప్లెక్స్ చాలా చాలా దుర్భర పరిస్థితుల్లో ఉంది, దురవాసనతో ఉంది. చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వం మనకి అవసరమా అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ అధికారులు చెత్త శుభ్రపరచుటలో విఫలం చెందారన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలను సాగనంపుదామని, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అధికారులకు పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ శుచి శుభ్రత కాపాడటంలో లేదన్నారు, ఇన్నాళ్ళు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అని వారు తెలుసుకోవాలన్నారు, ఇన్ని రోజులు ప్రజల గురుంచి ప్రజా ఆరోగ్యం, ప్రజా శ్రేయస్సు కోరే వారెవరు ప్రజా ప్రతినిధులు కానందునా వారిని ఎవరు ప్రశ్నించడం లేదన్నారు, కానీ ఇప్పుడు రాయదుర్గం ప్రజలు దేవోభవ అంటూ వారి క్షేమమే లక్షంగా ముందుకెళున్న గౌని ప్రతాప్ రెడ్డి వచ్చాడని సంబంధిత అధికారులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ సీ వై పార్టీ యువ నాయకులు హనుమంతు యాదవ్, రాజు యాదవ్ మరియు వంశీ యాదవ్, సోమశేఖర్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం గ్రామంలో రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగలాపురం గ్రామ సచివాలయం పరిధిలో పనిచేసే 5మంది గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేసి ఎంపీడీవోకి రాజీనామా లెటర్లును వాలంటీర్స్ అందజేశారు. గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్న కోసం పనిచేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని అలాగే రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మెట్టు గోవింద రెడ్డిని మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. రాజీనామా చేసిన వాలంటీర్ల పేర్లు కురుబ రుద్రేష్, వన్నూరు స్వామి, చుక్క బసవరాజ్, షేక్ అధవుల్లా, నాగరాజు కలరు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి
# టిడిపితోనే సాధ్యం

### ఎన్నికల ప్రచారంలో నందమూరి వసుందర దేవి



**హిందూపురం మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని నందమూరి వసుంధర దేవి వెల్లడి.హిందూపురం మున్సిపల్ పరిధిలోని మేలాపురం, ముదిరెడ్డిపల్లి, సదాశివ నగర్, మార్కండేయ నగర్, సింగిరెడ్డిపల్లి ప్రాంతాల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి గురువారం నాడు రోడ్ షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ విక్టరీ సింబల్ చూపిస్తూ తెలుగుదేశాన్ని గెలిపించాలని బాలయ్య బాబుకు అఖండ మెజారిటీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. వసుందర దేవికి ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. గజమాలతో ఆమెను సత్కరించారు. వసుంధర దేవి ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూపురం మున్సిపల్ పరిధిలోని మేలాపురం, ముదిరెడ్డిపల్లి, సదాశివ నగర్, మార్కండేయ నగర్, సింగిరెడ్డిపల్లి ప్రాంతాల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి గురువారం నాడు రోడ్ షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ విక్టరీ సింబల్ చూపిస్తూ తెలుగుదేశాన్ని గెలిపించాలని బాలయ్య బాబుకు అఖండ మెజారిటీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.వసుందర దేవికి ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. గజమాలతో ఆమెను సత్కరించారు. వసుంధర దేవి ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన లభించింది.ఆంధ్ర రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం బీసీలను చాలా చిన్నచూపు చూసిందని బడుగు వర్గాలకు దళిత వర్గాలకు ముస్లిం వర్గాలకు తీరని అన్యాయం చేసిందని వారికి రావలసిన పథకాలు అన్ని రద్దు చేసిందనివారిపట్ల కఠినంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించడం భయభ్రాంతులకు గురి చేయడం తప్ప ఆ వర్గాలకు వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని నందమూరి వసుందర దేవి పేర్కొన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీలకు దళితులకు మైనార్టీ వర్గాలకు మంచి పథకాలు అమలుపరచి వారిని ఆదుకుంటామని పేర్కొన్నారు. ఉమ్మడి కూటమి గొప్ప మేనిఫెస్టో రూపొందించిందని ప్రజలకు తెలియజేశారు. టిడిపి బిజెపి జనసేన ప్రభుత్వం అధికారులకు వస్తే ప్రజలకు గొప్ప సేవలు అందడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శైలు గెలుపు కోసం మండల కన్వీనర్ ఓబిరెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం శైలు గెలుపు కోసం మండల కన్వీనర్ ఓబిరెడ్డి మమ్మురంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఓబిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శైలజనాధుని గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించాడు. సాకే శైలజనాథ్ గెలిస్తే నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీరు తాగునీరు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటాడని అన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టాలు శైలజనాథ్కు తెలుసని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చేసి నిరూపిస్తాడని ఆయన ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తమ కుటుంబం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిటాల సిద్ధార్ధ సమక్షంలో మొత్తం 270 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ నుంచి మాజీ ఎంపిటిసి శేఖర్, ఈశ్వరయ్య, బండి ప్రసాద్, రమణతో పాటు 250 మంది, చెన్నేకొత్తపల్లి మండలం, సుబ్బరాయునిపల్లి గ్రామం నుంచి 10మంది పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే రామగిరి మండలం నసనకోట ముత్యాలంపల్లి గ్రామాల నుంచి 10మంది, కనగానపల్లి మండలం, బద్దలాపురం గ్రామం నుంచి ముగ్గురు పరిటాల సిద్ధార్థ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీలో తగిన న్యాయం జరగలేదనే అందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కానీ, గ్రామాల్లో చేయాల్సిన పనులు కానీ ప్రకాష్ రెడ్డి చేయలేకపోయారన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చాక వాటిని చేసి చూపిస్తామన్నారు. నమ్మిన వారిని కూడా ప్రకాష్ రెడ్డి మోసం చేశారు కాబట్టే.. ఈరోజు ఓటమి అంచుల్లో ఉన్నారని సునీత అన్నారు.

# చంద్రబాబు పాలన- రాష్ట్ర ప్రజల ఆలన

▸▸ మొదటి పేజీ తరువాయి



బీసీ కింద ప్రత్యేక చట్టం. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చంద్రన్న తోనే సాధ్యం అన్నారు. అలాగే టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల అభివృద్ధి చెందే విధంగా మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. సైకో ప్రభుత్వం పోవాలంటే, సైకిల్ రావాలని అందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు జెసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబును

# అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ జడ్పిటిసి ప్రస్తుత సర్పంచ్ కె సందీప్ కుమార్ ఇంట్లో ఎన్డీఏ కూటమి నాయకుడు కాపు రామచంద్ర రెడ్డి సొంత ఊరిలో మొదటిసారిగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన ఆమిలినేని సురేంద్ర బాబు మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీ నారాయణని ఇద్దరినీ సైకిల్ గుర్తుకే ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి భర్త చెన్నప్ప, మాజీ మండల కన్వీనర్ వెంకటేష్, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మేకప్ప గారి రాము, బైరసముద్రం మాజీ ఎంపీటీసీ భర్త లింగన్న, వైస్ సర్పంచ్ బి గోపాల్, 3వ వార్డు మెంబర్ ఈరన్న, 9వ వార్డు మెంబర్ నాగేంద్ర, శేఖర్, అంజి, అనిల్, సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.



### ధర్మవరంలో సినీనటి నమితకు

# బ్రహ్మరథం

### ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోసం రోడ్ షో

### జనం నీరాజనాలు

### సత్య కుమార్ విజయంతో నే అభివృద్ధి సాధ్యం: నమిత

ధర్మవరం మేజర్ న్యూస్ : ప్రముఖ సినీనటి నమిత గురువారం ఎన్డీఏ ఉమ్మడి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విజయం కోసం ధర్మవరం లో ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టి నీరాజనాలు పలికారు. గురువారం సాయంత్రం 6 గంటలకు గాంధీనగర్ లోని చౌడేశ్వరి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శ్రీదేవి థియేటర్ రోడ్డు మీదుగా అంజుమన్ సర్కిల్, తేర్ బజార్, మెయిన్ బజార్ ఎన్టీఆర్ సర్కిల్ కాలేజీ సర్కిల్ కళాజ్యోతి సర్కిల్, కే పి టీ వీధి, మాధవ్ నగర్ కన్యకా పరమేశ్వరి సెంటర్ మీదుగా కదిరి గేటు వరకు రోడ్ షో సాగింది. ప్రముఖ సినీనటి నమిత ధర్మవరం రావడంతో ఆమెను చూడడానికి జనం ఎగబడ్డారు. ఆమెకు అడుగడుగునా పూలమాలలతో స్వాగతం పలికారు. దారుల పొడవున జనం నిలబడి ఆమె రోడ్డు సోను వీక్షించారు. ప్రధాన సెంటర్లోని దేవాలయాలలో పూజలు నిర్వహించి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈమె తమదైన శైలిలో ఓటరును ఆకర్షించడంలో ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. ఓటర్లు కూడా నమితకు అభివాదం చేస్తూ



తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా నమిత మాట్లాడుతూ ధర్మవరం ఓటర్లు చైతన్యవంతులని ఎవరికి ఓటు వేస్తే ధర్మవరం అభివృద్ధి చెందుతుందో ముందునే ఊహించుకు న్నారన్నారు. వారు ఊహించుకున్నట్లే సత్య కుమార్ యాదవ్ను ఎమ్మెల్యేగా చూడాలన్నదే ఇక్కడ ఓటర్ల అభిమతంగా తేలిందన్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధి అరాచకాలు దౌర్జన్యాలు దోపిడీలు అవినీతి పెరగడం వల్లే ప్రజలు కూడా కొత్త వ్యక్తిని ఆదరించాలని నిర్ణయానికి వచ్చారన్నారు. సత్య కుమార్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కేంద్రం నుంచి అనేక సంక్షేమ అభివృద్ధి పొలాలు తీసుకువచ్చి ధర్మవరాన్ని అభివృద్ధిలో దూసుకుపోయేలా తీసుకురావడంలో ఆయన కీలకపాత్ర పోషిస్తూ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ధర్మవరం ప్రజలు తనకు బ్రహ్మరథం పట్టడం జీవితంలో మరిచిపోలేనిది అన్నారు. ధర్మారం పట్టు పరిశ్రమంటే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అటువంటి ధర్మారంలో సత్య కుమార్ యాదవ్ విజయం కోసం తాను ఇక్కడికి రావడం ఆనందంగా ఉందన్నారు. సత్తి కుమార్ గెలుపు ఖాయమని విజయం తర్వాత సత్తి కుమార్తో కలిసి విజయోత్సవం జరుపుకుం టానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఆమె రోడ్ రోడ్స్ విజయం లో కీలక పాత్ర పోషించారు.

### ఎపిఐఐసి భూములు

# మీ గ్రామం పక్కన ఉండటం మీ అదృష్టం



### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ ఎపిఐఐసి భూములును అభివృద్ధి చేసి అక్కడ రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి వసతి కల్పించి కుటిర పరిశ్రమ, గార్మెంట్స్ పరిశ్రమ తెచ్చి ఇక్కడి భూములకు కూడా మంచి ధరలు వస్తాయి కాబట్టి మీ గ్రామం చాలా అదృష్టం చేసుకుందన్నారు. బీటీపీ కాలువ పూర్తి చేసి 114 చెరువులకు నీళ్లిచ్చి అభివృద్ధి చేస్తాం.. మిగిలిన నియోజకవర్గాల కంటే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడింది.. తప్పకుండా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. రాబోయే రెండున్నరెళ్లలో బీటీపీకి నీళ్ళు తెచ్చి గ్రామాల్లో నీటి సౌకర్యంతో పాటు బోర్లు కూడా రీఛార్జ్ అవుతాయాని తెలిపారు. ఉన్నత చదువులు చదివి మన ప్రాంతంలో అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. మన నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం పరిశ్రమల కోసం భూమి తీసుకున్నారు. అక్కడ కొంత వరకు విద్యుత్, నీళ్లు, రోడ్లతో పాటు మౌలిక వసతులు కల్పిస్తే వంద శాతం పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కళ్యాణదుర్గం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న నాయకుడు మన జగనన్న

▸▸ మొదటి పేజీ తరువాయి

కూడా ప్రజలకు చేరువ చేసే దిశగా వై.యస్.ఆర్ విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేసి భారతదేశంలో గ్రామ స్వరాజ్యాన్ని అమలు పరచిన మొదటి రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ ని నిలిపిన ఘనత మన వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ప్రజలందరూ రానున్న రోజుల్లో అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే జగనన్నకు అండగా నిలవాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరొక్కసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి కి వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ లను అధిక మెజారిటీతో గెలిపించి వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

### టిడిపి అభ్యర్థి సురేంద్ర బాబుకు మద్దతుగా వైసీపీని వీడి టిడిపిలో చేరిన 22 వైసీపీ కుటుంబాలు

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మండల పరిధిలోని చాపరి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి అభ్యర్థి ఆమిలి నేని సురేంద్రబాబు కు మద్దతుగా వైసీపీకి వీడి టిడిపిలో సురేంద్రబాబు క్యాంప్ కార్యాలయంలో సురేంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. సురేంద్రబాబు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో జయం బలరాం రంజిత్ హజరత్ గాజుల వెంకటేశులు రామకృష్ణ హక్కులప్ప రవి నాయక్ తిమ్మప్ప గొర్ల రామాంజనేయులు మద్రప్ప నరేష్ బలరాం మల్లేష్ హనుమంతు లోకేష్ హనుమంత రాయుడు కుమ్మరి తిమ్మప్ప నాగరాజు చాకలి రామాంజనేయులు రాయుడు చిన్న నాయక్ తదితర కుటుంబాలు అదేవిధంగా నారాయణపురం గ్రామానికి చెందిన హరిజన పరంధామ తదితరులు కళ్యాణదుర్గం సురేంద్రబాబు క్యాంపు కార్యాలయంలో సురేంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా వేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులకు తప్పని పింఛను తిప్పలు..

### – ఆధార్ లింక్ లేక అవస్థలు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి.పట్టణంలోని యూనియన్ బ్యాంకు వద్ద మండలంలోని పింఛన్ లబ్ధిదారులు పడి గాపులు కాశారు. తమ పింఛన్ బ్యాంకు ఖాతాలో జమ చేయడంతో నగదు తీసుకు నేందుకు పింఛన్ లబ్ధిదారుల ఇబ్బందులు వర్ణనాతీతం. వృద్ధుల అకౌంట్లకు ఆధార్ లింక్ లేకపోవడంతో ఎన్నో అవస్థలు పడ్డారు. బ్యాంకుల్లో సరైన సమాధానం ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కు మంటూ బ్యాంకుల వద్దనే పింఛన్ డబ్బుల కోసం వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో బ్యాంకులోకి వచ్చి వెళ్లేవారికి తమ పింఛన్ డబ్బులు తీసుకునేందుకు ఏమి చేయాలి అంటూ అందరినీ ధీనంగా అడగడం ఎంతగానో కలచివేస్తోంది. ఎండవేడిమి కి తాళలేక నీడన కూర్చునేందుకు తహతహలాడారు. పలుమార్లు సర్వర్ ప్రాబ్లం రావడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొందరు పింఛన్ లబ్ధిదారులు తినకుండా మధ్యాహ్నం అయినా ఇళ్లకు వెళ్లకుండా పింఛన్ కోసం వేచిచూశారు.

## ధర్మవరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గం కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ ను పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. గురువారం ధర్మవరం నియోజకవర్గం లోని బిల్వంపల్లి, ఏనుకుం ట్ల, నల్లాయకుంటపల్లి, నల్లచెర్లపల్లి, ముక్తాపురం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనతోపా టు యాదవ సంఘం నాయకులు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



అనంతరం వారు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో ఒక యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం గర్వకారణమన్నారు. అదేవిధంగా ఆయన గెలుపు కోసం యాదవులందరూ ఏకతాటిపై వచ్చి ధర్మవరం నియోజకవర్గంలో ఆయనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి సత్యకుమార్ తోనే సాధ్యమని వారు తెలిపారు. బీసీలందరూ ఏకమై ధర్మవరం నియోజకవర్గం కూటమి బిజెపి పార్టీ కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆ నియోజకవర్గంలోని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ యాదవ్, ఉమాపతి యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, రామంజి యాదవ్, కిరణ్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, గోవిందు యాదవ్ పాల్గొన్నారు.

## అభివృదికే పట్టం కట్టండి... అది బాలయ్యతోనే సాధ్యం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వున్న శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో తెలుగుదేశం పార్టి శ్రేణులు పూజ కార్యక్రమం నిర్వహించి అక్కడి నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి మేనిఫెస్టో ఏవైతే హామీలు ఉన్నాయో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని, మండల కన్వీనర్ రంగారెడ్డి తెలిపారు. చిలమత్తూర్ పట్టణ పురవీధులలో నందమూరి బాలకృష్ణ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇంటింటా తిరిగి కరపత్రాలు పంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతాయని, ప్రజలను పలకరిస్తూ సైకిల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థిస్తూ నాయకులు కార్యకర్తలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణయాదవ్, మాజీ సర్పంచ్ అశ్వతప్ప, నందీష్, మాజీ ఎంపీపీ గౌరీ శంకర్, మాజీ. సర్పంచ్ చెన్నమ, రామప్ప, బైరవరెడ్డి, తిప్పారెడ్డి, అంజినప్ప, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు స్వామి, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, రాజశేఖర్, గంగాధర, శ్రీనివాసులు, ఐ టి డి పి నాగరాజు, తెలుగు యువత నాగేంద్ర, మల్లికార్జున, ఎన్.బి.కె మూర్తి, నరేష్, రామంజి, ఆదినారాయణ ,మారుతి, పరిటాల వెంకటేష్, నాగరాజు, నరసప్ప , మైనార్టీ నాయకులు కలీం, రఫిక్ ,అల్లాజి, గౌస్ బాష, జమాలుద్దీన్, ఇర్ఫాన్, తెలుగు మహిళలు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు, క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జెస్, అనుబంధ సంఘా ల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, మాజీ ప్రజాప్రతి నిధులు, తెలుగు మహిళ లు, పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఆశ్రయం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నది

### – ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్



నంబు లపూలకుంట మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అక్క చెల్లెళ్లకు 32 లక్షల ఇల్లు మంజూరు చేసి జగనన్న కాలనీలుగా ఏర్పాటు చేసి ఊర్లను నిర్మించి నిరుపేదలకు ఆశ్రయం కల్పించిన జగనన్నతోనే సాధ్యమైందని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. తమకు ఖురాన్, బైబిల్, భగవద్గీత వంటి పవిత్ర గ్రంథా లకు ఎంత ప్రాధాన్యత ఉందో అంతే ప్రాము ఖ్యతను మా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల మేనిఫె స్టోకి ఇస్తారని తెలిపారు. వైఎస్ఆర్సిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మ ద్ పేర్కొన్నారు. గురు వారం మండల పరిధిలోని వెలిచ లమల, వెస్ట్ నడిమి పల్లి పంచాయతీలలో సింగల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, జడ్.పీ. టీ.సీ బాలకృష్ణ నాయుడు యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1,35,000 సచివాల ఉద్యోగాలతో పాటు మరో 70 వేల ఔట్సో ర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ప్రభుత్వం మాదేనని గర్వంగా చెప్పుకుం టాం అని తెలిపారు. నాలుగు లక్షల మంది వాలంటీర్లకు ఉపాధి కల్పించి సొంత ఊరికి సేవ చేసుకునే అవకాశం కల్పించ డంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చిన సీఎం జగనన్నను మరోసారి గెలిపించుకుందాం మనీ పిలుపునిచ్చారు. పైన చెప్పిన విధంగా చెప్పిన వాటన్నిటినీ ఇవ్వడంతో పాటు చెప్పనివి మరెన్నో పథకాలు పేదలకు అందించి వంద శాతం హామీలను నెరవేర్చిన ఘనత మా పార్టీకి దక్కుతుందని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసే విధంగా చెప్పుకునేలా చేసిన జగనన్నకు రాష్ట్ర ప్రజలు మరో సారి పట్టం కట్టబోతున్నారన్నది నిజ మన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, లీగల్ సేల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచ్ ఈశ్వర్ నాయక్, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు కన్వీనర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వైసీపీ ల్యాండ్ యాక్ట్ వస్తే ప్రజల భూములన్నీ జగన్ చేతుల్లో బందీ - పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్ట్ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని అప్పులు తెచ్చుకునేందుకు జగన్ రెడ్డి ఈ భూ చట్టం తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీలోని బీడుపల్లి, బీడుపల్లి తండా, బ్రాహ్మణ పల్లి, తదితర గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పల్లి సింధూరకు స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బాణా సంచ కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ యాక్టివ్ వల్ల ప్రజల ఆస్తుల కు రక్షణ లేకుండా పోతోందని పేర్కొన్నారు. ఇలాంటి చట్టం వల్ల ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకునేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం మోసపూరిత చట్టాన్ని అమల్లోకి తీసుక రావడానికే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కావాలంటే టిడిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అవినీతి వైసీపీ పాలన పోవాలంటే వైసీపీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ సర్జరీతో క్యాన్సర్ చికిత్స మేలు..

### – రోబోటిక్ సర్జన్ డాక్టర్ మొహమ్మద్ షాహిద్ – రోబోటిక్ సర్జరీ పై ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మెడికల్ కళాశాలలోని సుశ్రుత సెమినార్ హాల్లో రోబోటిక్ సర్జరీ పై అవగాహన కార్యక్రమాన్ని ఎమర్జెన్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ మహమ్మద్ షాహిద్ పాల్గొని రోబోటిక్ సర్జరీ తో శస్త్ర చికిత్సలు ఏ విధంగా అత్యంత సులభంగా చేయవచ్చో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సోదాహరణంగా తెలియజేశారు. వెన్నెముక, యూరాలజీ, గైనకాలజీ, అన్ని రకాల క్యాన్సర్లు కు రోబోటిక్ సర్జరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మినీ మల్లి ఇన్వేస్ విధానంలో ఓపెన్ సర్జరీలు అవసరమైన అన్ని సమయాలలో రోబోటిక్ సర్జరీ ద్వారా తక్కువ సమయంలో శస్త్ర చికిత్స పూర్తి చేయవచ్చని డాక్టర్ షాహిద్ తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ అనంత మెడికల్ కళాశాలలోనే డాక్టర్ షాహిద్ 2008 వ సంవత్సరం లో ఎంబిబిఎస్ లో చేరి 2013 లో ఎంబిబిఎస్ పూర్తి చేసి, నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో జనరల్ సర్జరీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రెంటాలజీ హాస్పిటల్ ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరా లజీ హైదరాబాదులో సర్జికల్ గ్యాస్ట్రియంటాలజీ పూర్తి చేసి, బిరియాట్రిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీలపై ఫెలోషిప్ పొంది చదివిన కళాశాలలోనే ఈరోజు గెస్ట్ లెక్చర్ ఇవ్వడం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థి డాక్టర్ షాహిద్ అత్యంత ప్రతిష్టాత్మక సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తిచేసి తన వైద్య సేవలను అనంత ప్రజలకు అందించడానికి ఇక్కడికి రావడం చాలా మందికి స్ఫూర్తిదాయకమని, తన లాగే మరింత మంది మన అనంతపురం వైద్య కళాశాల విద్యార్థులు అత్యున్నతమైనటువంటి వైద్య విద్యలు అభ్యసించి చదివిన కళాశాలకు చదువుకున్న ఊరుకు, పేద ప్రజలకు మేలు చేసేలా వైద్య విద్య అభ్యసించాలన్నారు. ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రధాన విభాగాధిపతి డాక్టర్ వేముల శ్రీనివాసులు మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సారోన్ సోనియా, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ నవీన్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామస్వామి నాయక్, డాక్టర్ భీమసేన చారి, డాక్టర్ రామస్వామి,డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ సుచిత్ర సౌరి, డాక్టర్ షహజీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# FORMAT C-1

(for candidate to publish in Newspapers ,TV)

## DECLARATION ABOUT CRIMINAL CASES

**(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)**

Name and address of candidate: **G. LAKSHMINARAYANA, S/o Late G. Chalapathi, aged about 60 years, resident of D.No.: 9-1-58-30, Panduranga Nagar, Hindupur Town, erstwhile District of Anantapuram, now Sri Sathya Sai District, A.P.**

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **HOUSE OF PEOPLE GENERAL ELECTIONS FOR THE STATE OF ANDHRAPRADESH**

Name of Constituency : **19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**

I **G. LAKSHMINARAYANA** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| (A). Pending Criminal Cases | | | | |
|---|---|---|---|---|
| **Sl. No** | **Name of Court** | **Case No. and Dated** | **Status of Case(S)** | **Section(s) of Acts Concerned and brief description of offence(s)** |
| 1 | Not applicable | Cr.No.208/2023 of Hindupur Rural P.S | Pending investigation | Sections 143, 341, 188 R/W 34 IPC |
| 2 | Not applicable | Cr.No.223/2023 of Hindupur II | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 3 | Not applicable | Cr.No.247/2023 of Kadiri Town P.S | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 4 | Not applicable | Cr.No.328/2023 of Hindupur-I Town P.S. | Pending investigation | Sections 341, 188 R/W 34 IPC |
| 5 | Not applicable | Cr.No.339/2023 of Hindupur-I Town P.S | Pending investigation | Wrongful restraint. disobedience to order duly promulgated by public servant with common intention |
| 6 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First class, Hindupur | C.C.No. 1213/2022, | Posted to 04-07-2024 for summons | sections 341, 188 R/W 34 IPC and section 51(b) of DMA-2005 |
| 7 | Principal Junior Civil Judge cum Judicial Magistrate of First | C.C.No. 1172/2023 | Posted to 06-05-2024 for summons | sections 341, 353 R/W 34 IPC |
| 8 | Not applicable | Cr.No.17/2022 of Kadiri Town P.S. | Pending investigation | sections 341, 188 R/W 34 IPC |

| (B) Details About cases of conviction of criminal offences | | | |
|---|---|---|---|
| S.No. Date(s) | Name of Court & of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment imposed |
| N/A | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**Sd/- G. Lakshminarayana**
**CANDIDATE OF TELUGU DESAM PARTY,**
**19-ANANTAPURAM PARLIAMENTARY CONSTITUENCY**



## ఉమ్మడి ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థి గెలుపు కోసం

**వడ్డే సిమెంట్ పోలన్న సత్య సాయి జిల్లా వడ్డెర్ల అధ్యక్షుడు జలపాటి కృష్ణమూర్తి సుడిగాలి పర్యటన**

**పుట్టపర్తి నియోజక వర్గం కొత్త చెరువు మండలంలో ఇంటింటి ప్రచారం విశేష స్పందన**

పుట్టపర్తి, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోనీ కొత్తచెరువు,బుక్కపట్నం, పుట్టపర్తి మండలలోనీ మైలే పల్లి, మల్లెంపల్లి, లోచర్ల, కొత్తచెరువు, మధురే బైలు గ్రామాలలో టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, జరిపిటి కృష్ణమూర్తి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సింధూర రెడ్డిని ,ఎంపీ అభ్యర్థి పార్థసారథి లను ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేసి ప్రతి ఒక్కరి కి తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ప్రతి ఒక్కరికి కోరారు. అలాగే ప్రజల నుంచి తెలుగుదేశం పార్టీకి విశేష స్పందన వస్తుందని తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి , వైకాపా అధికారం లోకి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన బీసీ మైనార్టీ వర్గాలకు మొండి చేయి చూపిందని తెలుపుతూ అందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న ,చంద్ర, గోవర్ధన్,క్రిష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



## దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి జయరామిరెడ్డి ప్రచారం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. అందులో భాగంగా గురువారం కూటమి అసెంబ్లీ అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ లను గెలిపించాలని కోరారు. స్థానిక అంబేద్కర్ నగర్లో ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి జయరాం రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగాన్నివిస్మరించిన ప్రజాప్రతినిధులు

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక హిందూపురం పట్టణంలో గురువారం నాడు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో హిందూపురం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు నిచ్చే అభ్యర్థులకే మద్దతు తెలియజేస్తామని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి జరుగుతున్న దశాబ్ద కాలంగా విద్యారంగాన్ని గాలికి వదిలేయడం సరికాదన్నారు హిందూపురం నియోజకవర్గంలో బడుగు




బలహీన వర్గాల విద్యార్థులు చదువు కొనసాగించడానికి.

చదువుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు విద్యార్థులు పడుతున్నారు . ఇప్పటికైనా హిందూపురం నియోజకవర్గం లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యేల అభ్యర్థులు గాని ఎంపీ అభ్యర్థులు గాని వాళ్ల మేనిఫెస్టోలో విద్యారంగ సమస్యలో పరిష్కారానికి తోడ్పడి ఎన్నికల మేనిఫెస్టోలో విద్య రంగానికి పెద్దపీట వేసిన వారికే నియోజకవర్గంలో ఉన్న విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు మద్దతు తెలిపాలని విద్యార్థి సంఘాలుగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, జస్వంత్, దేవరాజు, శశి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మర ప్రచారం చేసిన వైకాపా నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలోని రాంబాబు కాలనీ నందు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరికి మన జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధి, తెలుపుతూ నూతన మేనిఫెస్టో గురించి వివరిస్తూ, ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మన పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెవి ఉషశ్రీ చరణ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరితోనూ ఓటు అభ్యర్థిస్తున్న వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, మండల వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, హిందూపురం పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి చాలుకురు జగదీశ్ రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ ప్రచార భాగంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ శ్రీరాములు, వద్దే అంజి, గుడిపల్లి కళ్యాణ్, డీలర్ బాబు, మీసేవ నందకుమార్ రెడ్డి, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రంగేపల్లి నరసింహమూర్తి, గాజుల సంజీవ రాయుడు, గాజుల రామంజి, వద్దే నారాయణ, కలర్ సీనప్ప, కొత్తపల్లి కుమార్, బాబావలి, గాజుల నరసింహమూర్తి, చాకలి ఆనందప్ప, ఎస్ ఆదినారాయణ, వద్దే మారుతి, సజ్జ, ఉపేంద్ర, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థులను గెలిపించండి

**- ఓటర్లను అభ్యర్తిస్తున్న టిడిపి నాయకులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం బూదిలి గ్రామం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, ఎంపీ అభ్యర్థి బికే పార్థను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిమ్మల, విద్యా ధరణి, యువనాయకులు యువశేఖర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎపిఐసిసి వైస్ ప్రసిడెంట్ కేటి శ్రీధర్ ఆధ్వర్యంలో నియోజచవర్గ కాంగ్రెస్ పార్టి అభ్యర్దీ నరసింహులు ప్రచారం చేశారు. ఆంజనేయస్వామీ దేవాలయం నుండి డివిల్ రోడ్డు, సంత మార్కెట్, పెద్దమ్మగుడి, సప్తగిరికాలనీలలో ముమ్మర ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టి కి ఎంపి, ఎమ్మెల్యే ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రైతు రూణమాఫి 2 లక్షలు, ప్రత్యేకహెూదా గ్యారంటీ, ఇళ్ళులేని వారికి 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం, ఉచిత విద్య, ఉపాధి హమీ కూలీ రోజుకి 400లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతుకు మత్తదు ధర అందిస్తామని, కాంగ్రెస్ కు ఓటు వేయాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు విశ్వనాథరెడ్డి, గంగాధర్, వెంకటేష్, సిపియం పార్టి ఇంతియాజ్, పెద్దన్న, చంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కదిరివాసి కే.అబ్దుల్ హక్‌కు పీహెచ్‌డీ ప్రదానం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణానికి చెందిన కే. అబ్దుల్ హక్ కుప్పంలోని ద్రావిడ యూనివర్సిటీలో డాక్టర్ ప్రొఫెసర్ మురలీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫేమినిస్ట్ సెన్సిబిలిటీ ఇన్ పోస్ట్ ఇండిపెండెన్స్ ఇండియన్ ఇంగ్లీష్ ఫిక్షన్ అన్న అంశంపై పరిశోధనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరిశోధనకు గాను పీహెచ్డీ పట్టా పొందడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయన బెంగళూరు నార్త్ యూనివర్సిటీ (కోలార్) లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచే స్తున్నట్లు తెలిపారు. కదిరి పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అబ్దుల్ హక్ పీహెచ్డీ పట్టా పొందడంపై తల్లిదండ్రులు అబ్దుల్ రహిమాన్, నూర్జహాన్ పాటు వారి స్నేహి తులు, కుటుంబ సభ్యులు పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గుమ్మనూరు జయరాం కోసం మేము సైతం అంటూ కుటుంబ సభ్యులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ సతీమణి హర్షిత, సోదరి నందిని మరియు ఐశ్వర్య, గుమ్మనూరు శ్రీనివాసులు సతీమణి ఉమాదేవి ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు పట్టణంలోని 18, 19వ వార్డు నందు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు కుటుంబ సభ్యులు గ్రామంలో తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని, గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా, అంబిక లక్ష్మీనారాయణను ఎంపీ గా గెలిపించాలని వార్డు సభ్యులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ మహిళలు, మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే ఎన్నికల్లో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బెలుగుప్ప మండలంలో ఎఫ్ ఎస్ టి అధికారుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మండల పరిధిలోని ఎన్ గుండ్ల పల్లి నుండి బళ్ళారి మరియు నరసాపురం నుండి కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా వాహనాల్లో నగదు కర్ణాటక మద్యం గాని అక్రమంగా తరలిస్తే అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో/ ఎంసిసి అధికారి సుబ్బ రాజు, పోలీస్ కానిస్టేబుల్ రామాంజనేయులు, వీడియో గ్రాఫర్ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.

## పోతుకుంటలో టిడిపి ఇంటింటా ప్రచారం



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గం లో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థులైన సత్య కుమార్ యాదవ్ బీకే పార్థసారదుల విజయం ఖాయమని ఎస్సీ సెల్ ధర్మవరం మండలం టిడిపి అధ్యక్షులు వరదరాజులు పేర్కొన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్న ఆదేశాల ప్రకారం మరియు తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి అయినటువంటి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నగారు ఆదేశాను ప్రకారము రెండవ పోతుకుంట గ్రామం ప్రచారము నిర్వహించారు. సత్య కుమార్ అన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అదేవిధంగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అయినటువంటి శ్రీ బి.కె పార్థసారథి సైకిల్ ఓటు వేసి గెలిపించాలని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండలం టిడిపి మహిళా సంఘం అధ్యక్షురాలు తలారి వెంకటలక్ష్మి బిజెపి ఆఫీస్ నుంచి వచ్చిన టీం కార్యకర్తలు పోతుకుంట గ్రామానికి చెందిన టిడిపి బిజెపి నాయకులు నారాయణస్వామి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

**- హిందూపురం పార్లమెంట్ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో ను హిందూపురం పార్లమెంట్ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బి.కె.పార్థసారథి విడుదల చేశారు. సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు కొల్లకుంట ఆంజినప్ప, టీడీపీ నాయకులు కురుబ కృష్ణమూర్తి, పెనుకొండ మండల కన్వీనర్ సిద్దయ్య, టౌన్ కన్వీనర్ రవిశంకర్, రొద్దం మండలం ప్రధాన కార్యదర్శి మురళి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని సూపర్డెంట్ మాధవి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు నెలవారి పరీక్షలు, ప్రసవాలు, బాలింతలకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, ఆధార్ కార్డు కలిగి ఉన్న వారందరికీ కూడా ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా వివిధ రకాల ఉచిత రక్త పరీక్షలతో, ప్రత్యేక నిపుణులైన వైద్యులతో వైద్య చికిత్సలను కూడా అందిస్తున్నామని తెలిపారు. బిపి, షుగర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకొని, తగిన మందులను తీసుకోవాలని తెలిపారు. పట్టణములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా ఉన్నాయని, అక్కడ కూడా రక్త పరీక్షలతోపాటు అన్ని రకాల జబ్బులకు వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్య సలహాలు సూచనలు అక్కడి డాక్టర్లు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. సొంత వైద్యం పనికిరాదని, అది ఒక్కొక్కసారి ప్రాణాలకే ముప్పు తెస్తుందని తెలిపారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తగా మసులుకోవాలని తెలిపారు.

## వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

**- యూత్ నాయకులు గోపాల్‌రెడ్డి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ మండలం రాంపురం పంచాయతీ కొండంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని యూత్ నాయకులు గోపాల్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఉషమ్మ గెలుపు కోసం మేనిఫెస్టో వివరిస్తూ కొత్త పథకాలు తెలియజేస్తూ వృద్ధులతో రైతులతో మహిళలతో కలిసి పిన్ని గుండె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని తెలియజేస్తూ గడప గడపకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువత నాయకులు గోపాల్ రెడ్డి, అంజి నాయక్, సచివాలయం ఆదినారాయణ, పాలసీ ప్రసాద్ నాగరాజు, వాలంటర్ జనార్దన్ రెడ్డి, ప్రసాద్ నాయక్, తిరుపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు ప్రజా సంరక్షకులుగా ఉండాలి

**- ధర్మవరం ఎన్ డి ఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** అధికారం లోకి వచ్చినప్పటి నుంచి వైకాపా నాయకులు ప్రజా సమస్యలు పట్టించు కోక తమ ఆదాయ పెంపు మార్గాలు, దాడులు కబ్జాలకు పాల్పడు తున్నారని, పాలకులు ప్రజా సంరక్షకులుగా గాక.. అందుకు విరుద్ధంగా వ్యవహ రిస్తున్నారని, వీరి ఆగడాలకు బలైనా ప్రజలు ఎన్నికలలో తగు బుద్ధి చెబుతారని గురువారం మండల పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్య క్రమంలో ధర్మవరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి గత ఐదు సంవత్సరాలలో ప్రజా సమస్యలు విస్మ రించి అవినీతి అక్రమా లకు పాల్పడు తున్నా రన్నారు. మండలంలో ఏ గ్రామంలో పర్యటిం చిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ప్రధానంగా తమ దృష్టికి తెస్తు న్నారన్నారు. మౌలిక వసతులు కల్పన పై ఫిర్యాదులు చేస్తు న్నారన్నారని తెలి పారు. కేంద్ర ప్రభుత్వం జలజీవన్ పథకం ద్వా రా ప్రతి ఇంటికి తా గునీరు అందించే పథకాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేయడం లేద న్నారు. నిత్యం గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టే శాసనసభ్యునికి ప్రజల దాహం కేకలు వినపడలేదా? అని ప్రశ్నించారు. టెండర్ల ద్వారా వచ్చి కమిషన్ల పై ఉన్న శ్రద్ధ ప్రజా సమ స్యల పరిష్కారం పై వారికి లేదన్నారు. వందల కోట్లు విచ్చించి నిర్మిస్తున్న జిల్లేడు బండ రిజర్వాయర్ కారణంగా భూములు, నివాస గృహాలు కోల్పో తున్న రైతులు, ప్రజలు కు ప్రభుత్వం అందించే పరిహారంపై నీటికి ఎటువంటి ప్రకటన ఇవ్వలేదన్నారు. ముంపు, నిర్మాణం కారణంగా ఎన్ని ఎక రాల భూమి సేక రిస్తారు. ఎంత పరిహారం అందిస్తారు అన్న విషయాలు ప్రకటించకపోవడం శోచనీయమని విమర్శించారు. రిజ ర్వాయర్ నిర్మాణానికి ప్రజల సమ్మతి, వ్యతిరేకత తెలుసు కోవడానికి ఏర్పాటు చేయాల్సిన గ్రామస భలను సైతం ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. సొంత గ్రామం భూము లు కోల్పోతున్న బాధితులకు ఊరట కల్పించే చర్యలు చేపట్టలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే భూ నిర్వాసి తులకు సరియైన న్యాయం అందిస్తామ న్నారు. ప్రజల వినత లు, అభ్యంతరాలు తెలుసుకొనడానికి గ్రామసభలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజ లకు న్యాయమైన పరిష్కారం, బాధితు. లకు భవిషత్ భరోసా కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. భూ నిర్వాసితులు తమ గోడు వెల్లబో సుకునడానికి వెళ్లిన బాధితుల పట్ల శాసన సభ్యులు అహంకార ధోరణితో ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమ స్యల పరిష్కారానికి తాను స్వయంగా గ్రామాలలో సంచరిస్తా నన్నారు.
రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ధనార్జనే ధ్యేయంగా ఉన్న అధికార పక్షానికి ప్రజలు ఎన్నికలలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నా రు..ఎన్నికల ప్రచా రంలో భాగంగా మండల పరిధిలోని మంగళమడక, పొడరా లపల్లి, రామస్వామి తండా, గుడ్డంపల్లి తండా, సానే వారి పల్లి పంచాయతీలలో విస్తృ తంగా ఎన్నికలు ప్రచా రం నిర్వహించారు. ప్రజలనుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, ధర్మవరం నియోజక వర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్, టిడిపి మండల కన్వీ నర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, మనోహర్, మండల ఇంచార్జ్ సోమల ప్రకాష్, జన సేన నాయకులు , చంద్ర, పలు గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా మన జగనన్న పాలన

**-ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా మన జగనన్న పాలన జరుగుతున్నది అంటూ వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా 2వ రోజు గురువారం పలు గ్రామాలలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా పెద్దవడుగూరు మండలంలోని కోనాపురం, రావులుడికి, చింతలచెరువు, కండ్ల గూడూరు, దిమ్మగుడి, చిన్నవడుగూరు, తో కలిపి దాదాపు 10 గ్రామాలు లో ప్రచారం నిర్వహించారు.మండల వ్యాప్తంగా గ్రామాలలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మరింత అభివృద్ధిని సాధించాలంటే ఒక జగనన్నతోనే సాధ్యమని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**15 కుటుంబాలు వైసీపీలో చేరిక**

పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా ప్రచారంలో భాగంగా 15 కుటుంబాలు టిడిపిని వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి కండువా కప్పి సగర్వంగా పార్టీలో ఆహ్వానించారు. పార్టీలకు చేరిన అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పథకాలపై ఆకర్షితులై పార్టీలకు చేరినట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపు కోసం తమ సాయి శక్తుల మేరకు కృషి చేస్తామని తెలిపారు.

**30 కుటుంబాలు వైసీపీలో చేరిక**

తాడిపత్రి పట్టణంలోని ఆర్డిటి కాలనీకి చెందిన లక్ష్మీదేవి, మానస, హబీబ్,కృష్ణవేణి సరస్వతి తో పాటు మరో 25 కుటుంబాలు టిడిపిని వీడి గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి సమక్షంలో వైసీపీలో చేరారు. కేతిరెడ్డి రమాదేవి మహిళలకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి సగర్వంగా ఆహ్వానించారు. పార్టీలకు చేరిన అనంతరం మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కేతిరెడ్డి రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వేయించి అధిక మెజారిటీతో వైసిపి పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తాడిపత్రి పట్టణంలో ఫ్లాగ్ మార్చ్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** జరుగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా గురువారం పట్టణంలోని గాంధీ కట్ట, గాంధీనగర్, బండ మజీద్, చిన్న బజార్ ప్రాంతాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణ పోలీస స్టేషన్ నుంచి చిన్న బజార్ వరకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలోపట్టణ సీఐ మురళీకృష్ణ,ఎస్.ఐ గౌస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులాలను రెచ్చగొడుతున్న వైసిపి

**-క్రిస్టియన్లు, మైనార్టీలు చంద్రబాబు వైపే ఉన్నారు**

**-రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం నాదల్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసీపీకి ఓటమి తప్పదని తెలిసి టిడిపి, బిజెపి, జనసేన కూటమిపై విషం కక్కుతూ మతం మంటలు, కులాల కుంపట్లు రెచ్చగొట్టి వైసిపి నాయకులు రాజకీయంగా లబ్ధి పొందాలని చూడటం సిగ్గుచేటని బి ఎం నాదల్ వైసీపీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వైసిపి నాయకులు మణిపూర్ లో జరిగిన సంఘటన బిజెపికి (మహాకూటమి కి) ఆపదిస్తూ మహా కూటమి మైనారిటీలకు వ్యతిరేకమని దుష్ప్రచారం చేయటం దుర్మార్గమని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మహాకూటమి మైనారిటీలకు వ్యతిరేకం కాదన్నారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో ఎన్ డి ఏ నేత్రుత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఖాయమని భావించి ఓటమిని సిపి నాయకులు అంగీకరించలేక పోతున్నారు. . దేశ సమగ్రతకు భిన్నంగా వ్యతిరేక విధానాలను నీరసిస్తున్న బిజెపి టిడిపి జనసేన కూటమి పూర్తి " సెక్యులర్ "పార్టీ అని పేర్కొన్నారు. క్రిస్టియన్లు మైనారిటీలు చంద్రబాబు వైపే ఉన్నారు. కాలువ శ్రీనివాసులుని అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని జోష్యం చెప్పారు. పలు వార్డుల్లో కాలువ శ్రీనివాసులు, జనసేన పార్టీ అధ్యక్షుడు మంజునాథ్ గౌడ, బిఎం నాదల్, టిడిపి పార్టీ కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వందమంది వాలంటీర్లు రాజీనామా

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంకేపల్లి తో పాటు మండల కేంద్రంలోని ముదిగుబ్బ1,2,3,4 సచివాలయ పరిధిలోని వందమంది వాలంటీర్లు గురువారం ముకుమ్మడిగా రాజీనామాలు చేసి ఆ పత్రాలను సచివాలయ కార్యదర్శులకు అందజేసి నట్లు ఎంపీడీవో జిఎన్ఎస్ రెడ్డి తెలిపారు. వాలం టీర్ గా ఉండడంవల్ల స్వచ్ఛందంగా వైసిపి పార్టీకి మద్దతుగా ప్రచారం పాల్గొని అందుకే రాజీనామాలు చేసి ప్రచార పర్వంలో పాల్గొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాలంటీర్లు తెలిపారు.

## అన్ని వర్గాల వారు టీడీపీ పాలన కోసం చూస్తున్నారు

**-ఇప్పటికే ఓటు ఎవరికి వేయాలన్నది డిసైడ్ అయ్యారు**

**-ఎన్నికల ప్రచారంలో పరిటాల రవి కోడలు పరిటాల జ్ఞాన**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**, రాష్ట్రంలో అన్ని వర్గాల వారు ప్రస్తుతం టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని పరిటాల రవి కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో ఉదయం, సాయంత్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కూటమి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఆమె వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలన్నదానిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ మళ్లీ గెలవాలని.. గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ పాలనతో ప్రజలు విసిగిపోయారని.. టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

## తెలుగుదేశం పార్టీకి చేనేతలు అండగా ఉంటాం

**-ఎన్నికల ప్రచారంలో పామిశెట్టి శేఖర్ వెల్లడి**



**హిందూపురం మేజర్ న్యూస్:** చేనేత కులాలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు అండగా ఉంటాయని టిడిపి నాయకులు పామిశెట్టి శేఖర్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో గురు వారం నాడు తొగటవీర క్షత్రియ కుల బాంధవులు తెలుగుదేశం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముదిరెడ్డిపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకు లు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు పామిశెట్టి శేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి అండగా చేనేత కులాలు ఎప్పుడూ ఉంటాయని,తెలుగుదేశం పార్టీకి రంగనాయకుల ఫ్యామిలీ ఎంతో సేవ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఖచ్చితంగా మూడోసారి ముచ్చటగా బాలకృష్ణ గెలిపియాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వడదెబ్బ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వైద్య సిబ్బంది సూచించారు. గురువారం యల్లనూరు మండలం తిమ్మంపల్లి పిహెచ్సి పరిధిలోని బుక్కాపురంలో వడదెబ్బపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సిహెచ్ఓ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, గ్రామాల్లో ప్రజలు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల లోపు పొలాల్లో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ఎండలో వెళ్లాల్సి వస్తే తలపై టవ్వాలు, టోపీ ధరించాలని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ సోకినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సిబ్బంది సూచించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ ఎన్ దీనా కుమారి, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంఎల్ హెచ్పి దివ్య, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్యే సతీమణి అపర్ణ రెడ్డి ప్రచారం



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలం లో జోరుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి అపర్ణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం మండలం లోని కమ్మ వారిపల్లి నల్ల సింగయ్య గారి పల్లి గ్రామాల్లో ఇంటిట ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరో మారు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించా రు. ఎమ్మెల్యే సతీమణి దాక సందర్భంగా మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఇంటింటా ఎమ్మెల్యే సతీమణి పర్యటిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. ఎమ్మెల్యే దిద్దికుంట శ్రీధర్ రెడ్డి ఈ ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. మాయమాటలకు మోసపోయి టీడీపీ వారిని అందలమెక్కిస్తే మళ్లీ మనకి కష్టాలు మొదలవుతాయని.. అందుకే మళ్ళీ వైఎస్సార్సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతా బాయి, వైసిపి నాయకులు, మహిళ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి..టిడిపిని గెలిపించండి

### – ఎన్నికల ప్రచారంలో టీడిపి నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో టీడిపి అధినేత చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో టీడిపి ప్రభు త్వం తో రాష్ట్రాభి వృద్ధి, ప్రజాసంక్షేమం కోసం సైకిల్ గుర్తుకు మీద ఓటువేసి గెలిపిం చాలని మండల కన్వీ నర్ రాజశేఖర్ తెలి పారు. మండల కేంద్రం లోని ఎంపీటీసీ 2 పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఇంటింటా కలిసి తిరుగుతూ టీడీపి మేనిపెస్టోను వివరిస్తూ ముందుకు సాగారు. టీడిపి మండల నాయ కులకు ఇంటింటా అపూర్వ స్పందన లభించింది. పలువురు నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకా ల ముసుగులో రాష్ట్ర న్ని అప్పులు పాలు చేసి పరిశ్రమలు రాకుం డా ఎపి అభివృద్ధి కి అడ్డుపడిన ఘనత ఈ ముఖ్యమంత్రిదని విమర్శించారు.పూర్తి స్థాయిలో మధ్య నిషే దం చెప్పి ప్రజలును మోసం చేసిన జగన్ ను రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే ఉందన్నారు. అభివృద్ధి ప్రదాత, సంక్షేమ భారతి సారథి చంద్ర బాబును ముఖ్య మంత్రి కావాలని అందుకు అందురీకి కృషి చేస్తామ న్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ దాదెం శివా రెడ్డి, మాజీ జడ్పీటిసి అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, తలమర్ల వాండ్లపల్లి సర్పంచ్ జొన్నా హర్ష వర్ధన్ నాయుడు, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప, నాసు నరసింహులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్ధ నాయుడు, కిరణ్, ర మేష్, లక్ష్మి పతి నాయుడు, యనమల హరినాథ్ రెడ్డి, వేణు, బార్ రియాజ్ అహ్మద్, గంగులప్ప, మహేష్, భూషణ యాదవ్, ఆనంద్, మైనార్టీ నాయకులు బాబు, మల్లి నాయుడు,మేకల అంజి, మల్లి, శ్రీనా ఇతర నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ కల్పనలో వివక్షత చూపని ప్రభుత్వం

### –జగనన్న అంటే నమ్మకం..చంద్రబాబు అంటే మోసం – వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

### –హోరెత్తిన వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం – సొంత బిడ్డలా ఆదరిస్తున్న ప్రజలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైయస్ జగనన్న అంటే నమ్మకమని.. చంద్రబాబు అంటే మోసం.. కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ అని.. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు నాయుడు తన పాలనను చూసి ఓటు వేయండి అని అడిగే దమ్ముందా అని శింగనమల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనేయులు ప్రశ్నించారు. బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లి, రాఘవేంద్ర కాలనీ, బీజేపీ కాలనీ, బోయకొట్టాల, బద్రంపల్లి, గోవిందంపల్లి, జంతులూరు గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులు, జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి గడపగడపకు వైఎస్ఆర్ ఎన్నికల ప్రచారాన్ని వీరాంజనేయులు చేపట్టారు.గ్రామాల్లోని మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఆత్మీయ స్వాగతం పలికారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో డ్యాన్స్ లతో ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిన మేలును వివరించారు. సంక్షేమం ఇలానే కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కరపత్రాలు అందజేశా రు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటికే తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుం దన్నారు. మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ స్థాపన దిశగా జగనన్న ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ వారి ప్రాణాలను కాపాడుకున్నారు కానీ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోలేదన్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజల్ని మోసం చేసేందుకు మాయమాటలు చెబుతున్నారన్నారు. ఇలానే సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు.

**టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో అందించిన పాలనను మెచ్చి టీడీపీ నుంచి వైసీపీలోకి నాలుగు కుటుంబాలు చేరాయి. బుక్కరాయసముద్రం మండలం భద్రంపల్లి గ్రామంలో టీడీపీ పార్టీకి చెందిన చెరుకూరి వెంకటేష్, చెరుకూరి వెంకట రాముడు, బుల్లె ఉపేంద్ర, బుల్లె రామాంజనేయులు ప్రభుత్వ విద్యా సలహాదారు సాంబశివారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆకర్షితులమై వైసిపి పార్టీలోకి చేరుతున్నట్టు వారి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చెప్పారు అంటే చేస్తారని నమ్మకంతో రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా జగనన్నను, నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడే అభ్యర్థులను ఎన్నుకుంటేనే ప్రజలకు న్యాయం

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్..



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులను ఎన్నుకుంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు.ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్, సిపి ఐ, సిపిఎం అభ్యర్థులను బలపరిచే దిశగా ఎన్నికలు దగ్గర పడడంతో ప్రచారం ఊపందుకుంది. గురువారం నగరంలో రామచంద్ర నగర్, ఎర్రనేల కొట్టాల, రెవెన్యూ కాలనీ, ఇతర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టా రు. ఈ ప్రచారంలో సిపిఐ అనంత అభ్యర్థి సీ. జాఫర్ తో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు ప్రతి నెల రూ.4 వేలు, దివ్యాంగులకు ప్రతినెల రూ.6 వేలు అందజేస్తా మన్నారు. మన అభ్యర్థి జాఫర్ సమస్యలపై పోరాడి సాధించే గల వ్యక్తి అని పేర్కొన్నారు. అనంత పట్టణ అభివృద్ధి చెందాలంటే ఒక సిపిఐ కే సాధ్యమన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులైన అనంత కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వి. మల్లికార్జున తమ ఓటు హస్తం గుర్తుకు వేసి బలపరచాలన్నారు. కంకి కొడవలి గుర్తు సిపిఐ అనంత అర్బన్ అభ్యర్థి జాఫర్కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో అనంతపురం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు లింగమయ్య, కేశవరెడ్డి, రామకృష్ణ, కత్తి నారాయణస్వామి, రమణ సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్, జిల్లా కార్యదర్శి రాజేష్, ఏఐటీయూసీ, జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఓటు వేసుకుందాం... నియోజకవర్గాన్ని కాపాడుకుందాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శింగనమల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వ్యక్తులకే ఓటు వేయండి తప్ప.... అగ్రవర్ణాల చేతుల్లో కీలుబొమ్మగా మారిన అభ్యర్థులకు ఓట్లు వేయవద్దని ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు మల్లి దళితులకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని జిల్లా ఎస్సీ ,ఎస్టీ ప్రజా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో మల్లి మాట్లాడుతూ దాదాపు లక్ష మంది ఎస్సీ ఓటర్లు ఉన్న సింగనమల నియోజకవర్గంలో దళితులు అభివృద్ధి చెందింది లేదని కేవలం ఎస్సీ నియోజకవర్గాన్ని అడ్డం పెట్టుకొని ఆలూరు సాంబశివరెడ్డి తన భార్య జొన్నలగడ్డ పద్మావతికి టికెట్ తెచ్చుకొని 2019 ఎలక్షన్లలో గెలవడం జరిగిందన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో ఆలూరు ఫ్యామిలీ అభివృద్ధి చెందిందే తప్ప దళితులు అభివృద్ధి చెందలేదు. తన స్వార్థానికి బలైన వీరాంజనేయులుకి ఎమ్మెల్యే టికెట్ తెప్పించుకొని తిరిగి సింగనమల నియోజకవర్గంలో గెలిపించుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. వీరాంజనేయులు కేవలం సంతకాలు పెట్టే ఎమ్మెల్యే మాత్రమే అవుతా దన్నారు. జిల్లా అధ్యక్షుడు మన్నల పెద్దిరాజు, గౌర అధ్యక్షులు చెన్నంపల్లి సూర్య ప్రకాశ్, ఎర్రగుంట్ల ఓబులేసు,రమణ, పాల్గొన్నారు.



# కేజీబీవీ సిబ్బందికి ఒక్కరోజు గ్యాప్‌తో రీ ఎంగేజ్మెంట్ ఇవ్వాలి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏప్రిల్ 29న టెర్మినేషన్ మే ఒకటో తేదీన రీ ఎంగేజ్మెంట్ అంటే ఒక్కరోజు విరామంతో రీ ఎంగేజ్మెంట్ చేయటం అనేక సంవత్సరాలుగా వస్తున్నది. కానీ ఈ సంవత్సరం కేవలం 40 రోజులకు మే ఒకటి 2024 నుంచి 09 జూన్ 2024 రీ ఎంగేజ్మెంట్ ఇచ్చి తర్వాత తదుపరి ఉత్తర్వులు ఇస్తామని ప్రొసీడింగ్ ఇవ్వడం అన్యాయమని ఉమ్మడి అనంతపురం జిల్లా చైర్మన్ విజయ్ అన్నారు. ఏ శాఖలో కూడా ఇలాంటి పద్ధతి అనుసరించటం లేదని, 40 రోజుల రి ఎంగేజ్మెంట్ ఉత్తర్వులు కేజీబీవీ మహిళా ఉద్యోగులందరినీ తీవ్రభయాందోళనకు గురిచేస్తున్నాయి. తక్షణం ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని గత సంవత్సరము లాగానే ఒక్కరోజు గ్యాప్ తో రీ ఎంగేజ్మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఇప్పుడు ఇచ్చిన ఉత్తర్వుల వలన మూడు రోజుల వేతనం కోల్పోయే పరిస్థితి ఉన్నది. దీన్ని సరిదిద్దాలని మహిళా ఉద్యోగులను గందరగోళ పరచకుండా గతంలో లాగా తిరిగి ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# హజ్ యాత్రను పవిత్రంగా పూర్తి చేయండి

**– హజ్ యాత్రికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం – హాజరైన హజ్ యాత్రికులు**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని అరవింద నగర్ లో ఉన్న మస్జిదే మామూర్‌లో గురువారం జిల్లా నుంచి యాత్రకు వెళుతున్న హజ్ యాత్రి కులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనప ల్లికి చెందిన ప్రముఖ హజ్ ప్రసంగీకులు మౌలానా షాజహాన్ హాజరై హజ్ యాత్ర విశేషాల గురించి వివరించారు. హజ్ యాత్ర సందర్భంగా చేయాల్సిన అంశాలను గురించి ఆయన వారికి వివరించారు. హజ్ యాత్రలో అత్యంత పవిత్రంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ఎలాంటి దువా ఆచరించాలి ఎక్కడ ఆచరించాలి ఎలా వ్యవహరించాలి అనే అంశాలను ఆయన కులం కుశంగా వివరించారు. ఈ హజ్ యా త్రలో పాటించాల్సిన చర్యల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హజ్ యాత్రలో భాగంగా కాబాను సందర్శించడం హజరత్ మొహమ్మద్ రసూల్ అల్లా అలైహి వసల్లం ను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. కాబాను తవాఫ్ చేయడం ప్రత్యేక దువాను ఆచరించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు హజ్ యాత్రికులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారని, ఒక్కరికి కూడా సబ్సిడీ రుణం ఇచ్చిన పాపాన పోలేదని, ఎన్డీఏ కూటమికి గెలిపించుకుంటేనే ఎస్సీలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు బీసీఆర్ పేర్కొన్నారు. గురువారం ఆయన అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి ఎస్సీ కాలనీ, సదాశివన్ కాలనీ, టైగర్ కాలనీలో ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీ, ఎస్టీలకు వైసీపి ప్రభుత్వం అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. దాదాపు 27 సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామన్నారు.

# టయోటా డీలర్ షిప్ వద్ద టీ గ్లోస్ ట్రీట్మెంట్స్ ప్రారంభం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మే 1వ తేదీ నుండి ప్రతి ఆదికృత టయోటా డీలర్షిప్ వద్ద టీ గ్లోస్ ట్రీట్మెంట్స్ అందుబాటులోకి వచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇది అత్యంత ప్రొఫెషనల్ పద్ధతిలో డెలివరీ చేయబడిన నాణ్యమైన కార్కేర్ సొల్యూషన్లకు అనుకూలమైన ఆక్సిస్ ను కస్టమర్లకు అందిస్తుందని, ఇది సంతోషకరమైన యాజమాన్య అనుభవాన్ని ఇస్తుందన్నారు. కార్ల తయారీ పరిశ్రమ లో మొట్టమొదటి సారిగా, టీ గ్లోస్ బ్రాండ్ క్రింద వాహనం యొక్క రూపాన్ని లోపల, వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను టీకేఎం అందిస్తుందన్నారు. ఇందులో సిరామిక్ కోటింగ్, అండర్ బాడీ కోటింగ్, సైలెన్సర్ కోటింగ్, ఇంటర్నల్ ప్యానెల్ ప్రొటెక్షన్ ఉన్నాయి. ఈ ట్రీట్మెంట్స్ వాహనాల సౌందర్య ఆకర్షణను పెంపొందించడమే కాకుండా పర్యావరణ పరమైన ప్రతికూలతలకు వ్యతిరేకంగా నిర్దిష్ట స్థాయి రక్షణను కూడా అందిస్తాయని పేర్కొన్నారు. కస్టమర్లకు సంతోషకరమైన యాజమాన్య అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.ఃడు ఆలోచించి ఎన్డీఏ. కూటమికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్..!

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో గురువారం ఉదయం జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి మొత్తం 216 మంది హజ్ యాత్రికులు వెళ్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా వ్యాక్సినేషన్ నర్వహించినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ తెలియజేశారు. వీరిలో ప్రధానంగా 60 ఏళ్లు లోపు ఉన్నవారికి ఒక వ్యాక్సిన్ 60 ఏళు పై రెండు వ్యాక్సిన్లు వేసినట్లు తెలిపారు. హజ్ యాత్రకు సంబంధించి ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉండడంతో ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని తెలిపారు. వారికి పూర్తిస్థా యిలో వ్యాక్సినేషన్ చేసుకున్న వారికి మాత్రమే యాత్రకు అవకాశం ఉం టుందని తెలిపారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



**యాత్రికులకు తీవ్ర అవస్థలు**

హజ్యాత్రికులు తీవ్ర అవస్థలు పడ్డారు. గురువారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆడిటోరియం బయట కార్యక్రమాన్ని నిర్వహించడంతో యాత్రికులు తీవ్ర అవస్థలు పడ్డారు. కనీసం ఎలాంటి టెంటు వేయకుండా కేవలం ఎండలో యాత్రికులను నిలిపి వ్యాక్సినేషన్ చేయడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. అధికార యంత్రాంగం కనీస వసతులు కూడా కల్పించకుండా వృద్ధులు ఉన్నప్పటికీ ఎలాంటి అదనపు సౌకర్యాలను కల్పించలేదు. ఎండ తీవ్రత అధికం అవడంతో పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మహిళలకు ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కనీసం ఫ్యాన్లు కూడా వేయకుండా వారు తీవ్ర అవస్థలు పడ్డారు. కొంతమంది ఎండ వేడిమి తట్టుకోలేక కుప్పకూలేరని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వసతులు లేకుండా ఇలా వ్యాక్సినేషన్ చేయడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పునరావృతం కాకూడదని కోరారు.

# కదిరి మళ్లీ వైసీపీదే..

**– ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గత రెండు పర్యాయాలు కదిరి నియోజకవర్గంపై వైఎస్ఆర్సిపి జెండాను ఎగురువేయడం జరిగిందని.. మూడో సారి మళ్లీ మేమే జెండా ఎగరవేస్తామని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. కదిరి కూటమి అభ్యర్థి పదే పదే కుల, మతాల ప్రస్తావన తీసుకొస్తు న్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని 33 వ వార్డు లో స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ కుల, మతాలక తీతంగా పాలన సాగిస్తున్న మా అధినేత జగన న్నకు వస్తున్న జనాధా రణలో కూటమి పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయంన్నారు. టిడిపి నుంచి వైఎస్ ఆర్సిపిలోకి రోజురోజుకి పెరుగుతున్న వలసలు చూసి కూటమి అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుందన్నారు. వైయస్సార్సీపీ తోనే భవిష్యత్తు గ్యారెంటీ అని నమ్మి మా పార్టీ లోకి నియోజకవర్గ ముఖ్య నాయకులం దరూ చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికలు ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీని చిత్తుగా ఓడిద్దాం...

**– ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేత పల్లె కిషోర్ రెడ్డి**



నల్లమాడ , మేజర్ న్యూస్ : ఈ ఎన్నికల్లో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి టీడీ పీని గెలిపించాలని టీడీపీ యువ నాయ కుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొ న్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి కి మద్దతుగా గురువారం మండలం లోని వేలమద్ది , కొండకింద తాండా పంచాయతీ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. యువ నాయకులు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ బాణా సంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు పల్లె కిషోర్ రెడ్డి మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ టీడీపి ఉమ్మడి కూట మి అభ్యర్థి పల్లె సింధూర, హిందూపురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలి పించాలని కోరారు. చంద్రన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యో గాలు ఉపాధి లభిస్తాయన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అవినీతి పాలన రాజ్యమేలుతోందని వాటికి చమర గీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. గత టిడిపి హయాంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్పితే, ప్రస్తుత వైసీపీఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వల్ల పుట్టపర్తి నియోజకవ ర్గానికి ప్రత్యేకంగా వసూళ్ల సంస్కృతి అని గుర్తు చేశారు. ఇలాంటి సంస్కృతి పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని హెూటల్లో అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ సిబ్బందికి ఒక్కరోజు విరామంతో రీ ఎంగేజ్మెంట్ ఇవ్వాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఏప్రిల్ 29న టెర్మినేషన్ మే ఒకటో తేదీన రీ ఎంగేజ్మెంట్ అంటే ఒక్కరోజు విరామంతో రీ ఎంగేజ్మెంట్ చేయటం అనేక సంవత్సరాలుగా వస్తున్నది. కానీ ఈ సంవత్సరం కేవలం 40 రోజులకు 1-5-2024 నుంచి 09-6-2024 రీ ఎంగేజ్మెంట్ ఇచ్చి తర్వాత తదుపరి ఉత్తర్వులు ఇస్తామని ప్రొసీడింగ్ ఇవ్వడం అన్యాయమని, గతంలో మాదిరే ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ కే విజయ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఏ శాఖలో కూడా ఇలాంటి పద్ధతి అనుసరించటం లేదన్నారు. 40 రోజుల రి ఎంగేజ్మెంట్ ఉత్తర్వులు కేజీబీవీ మహిళా ఉద్యోగులందరినీ తీవ్రభయాందోళనకు గురిచేస్తున్నాయి. తక్షణం ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని గత సంవత్సరము లాగానే ఒక్కరోజు గ్యాప్ తో రీ ఎంగేజ్మెంట్ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇప్పుడు ఇచ్చిన ఉత్తర్వుల వలన మూడు రోజుల వేతనం కోల్పోయే పరిస్థితి ఉన్నది. దీన్ని సరిదిద్దాలని మహిళా ఉద్యోగులను గందరగోలపరచకుండా గతంలోలాగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## కలిసికట్టుగా పనిచేసి శ్రీధర్ అన్నను గెలిపించుకుందాం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురువారం వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో చర్చ వేదిక ఏర్పాటు చేసుకున్నారు చర్చలు అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పుట్టపర్తి నియోజకవర్గంలో మళ్లీ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి అహర్నిశలు కృషి చేసి, పుట్టపర్తిలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి ఈ రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి, దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి, బిల్డర్ మల్లి ,నారాయణస్వామి, ఎంకే లక్ష్మీనారాయణ, పి వెంకటేష్ తదితర వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల మేనిఫెస్టో అబద్ధాల చిట్టా



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కూటమి నాయకులు విడుదల చేసిన మేనిఫెస్టో ఒక అబద్ధాల చిట్టా అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని కొట్లపల్లి, ఎస్సీ కాలనీ సురగాన పల్లి, గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కొట్లపల్లి ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, పల్లె రఘునాథ్ రెడ్డి, గతంలో ఇచ్చిన హామీలనే నెరవేర్చలేదని ఇప్పుడు ఇచ్చిన హామీలు ఎలాంటి పరిస్థితుల్లో నెరవేర్చరని తెలిపారు. పల్లె సింధూరమ్మ చిలక పలుకులు పలుకుతోందని పల్లె రఘునాథ్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని, ఆ హామీలు సాధ్యం కావని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని పుట్టపర్తి అభివృద్ధి కావాలంటే తిరిగి వైసిపి అధికారంలోకి రావాలని నియోజకవర్గంలో త్రాగు సాగు నీరు అందించడానికి, భగీరథ ప్రయత్నం చేస్తున్నామని అందుకోసం పనులు కూడా సాగుతున్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి మోసపు మాటలను నమ్మరాదని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్లపల్లి సర్పంచ్ కుల్లాయి రెడ్డి, వైసిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు మాధవరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్, ఎంపీపీ రమణారెడ్డి, బీడుపల్లి నాగిరెడ్డి, పెడపల్లి సతీష్ రెడ్డి మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ గంగాధర్, కో ఆప్షన్ సభ్యులుమాబు, నరసారెడ్డి, కోట్లపల్లి నిడిమామిడి ఇరగరాజు పల్లి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరజీవి దాచురి రామిరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో గురు వారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఒకరు, మాజీ శాసన మండలి సభ్యులు అమరజీవి దాచురి రామిరెడ్డి 8 వ వర్ధంతి కార్యక్రమం సభను నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివా సులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్ర మానికి యుటిఎఫ్ సీనియర్ నాయకులు గౌస్ ఖాన్, మైనుద్దీన్, ఆనంద్ లు అమరజీవి రామిరెడ్డి సేవలను కొనియాడారు. విద్యారంగంలో అనేక సమస్యల సాధనకు కృషి చేశారని, ఉపా ధ్యాయులకు తన తుది శ్వాస ఉన్నం తవరకు సేవ చేశారని, తమ జీవితమంతా విద్యాభి వృద్ధికి త్యాగం చేశా రని వక్తలు తెలియజే శారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, సునీల్ కుమార్, ఆజం భాష, మనోహర, మహ బూబ్ బాషా, రమేష్, నాగరాజు, బ్రహ్మచారి, ఖాజా, హనీఫ్ ఖాన్, మధుసూదన్, ఖాజా పీర్, రమణ నాయక్, బాలాజీ నాయక్ తదితర ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాకు అనుమతులు మంజూరు చేయాలి..

నల్లమాడ, మేజర్ న్యూస్ :అసలే ఎండా కాలం ఆపై తాగునీటి ఎద్దడి వెరసి ఉన్న బోరు బావు లో నీటిమట్టం పూర్తిగా ఎండిపో వడంతో మంచినీటి కోసం నానా ఇబ్బం దులు పడుతున్న వైనం. నల్లమాడ మేజర్ పంచాయతీ లోని ఎద్దుల వాండ్ల పల్లి తండాలలో తా గునీటి కోసం నానా ఇబ్బందులు పడు తున్నారు. మంచినీటి సమస్య పరిష్కరిం చాలని అనేకమార్లు గ్రామ సచివాలయ అధికారులను పంచా యతీ సర్పంచి విన్న వించడం జరిగిందని, అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాగునీటి సమస్య పరిష్కారానికి ఉన్న తాధికారుల కు అను మతులు మంజూరు కోసం నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు స్థానిక ఎంపీడీవో కార్యా లయం అధికారులు జిల్లా ఉన్నతాధి కారులకు తెలియ జేయడం జరిగింద న్నారు. సుమారు నెల రోజులుగా మంచినీటి సమస్యతో ఇబ్బం దులు పడుతున్నా మని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయకపోతే నూతన బోరుబావి ఏర్పాటు చేయడానికి ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేప ట్టాలని ఆ గ్రామప్రజలు అధికారులను వేడు కుంటున్నారు. మా గ్రామ సమస్యలు తెలు సుకుని తాగునీటి సమస్య పరిష్కరించి మా దాహార్తిని తీర్చా లని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా..

**– ఎలక్షన్ ముగిశాక పారిపోతాడు – 10 ఏళ్లుగా జనంలో లేని రఘువీరారెడ్డి**

**– టిడిపిని గెలిపించడానికే కాంగ్రెస్ పోటీ చేస్తోంది : వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప**



అగళి మేజర్ న్యూస్: నేను నియోజకవర్గంలోని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని,ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని 28 కిలోమీటర్ల దూరంలో నేనుంటే, 50 క్రిమినల్ కేసులు ఉన్న నేరచరిత్ర కలిగిన టిడిపి అభ్యర్థి 180 కిలోమీటర్ల దూరంలో ఉంటాడని, మీకు సేవ చేసే ఎమ్మెల్యే కావాల్నా, లేక సేవ చేస్తానని నమ్మించి దోచుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే కావాలా మీరే నిర్ణయించుకోవాలని ఓటర్లకు వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. గురువారం అగలి మండలంలోని రామాపురం, ఆర్ జి పల్లి,కోడి పల్లి,పూలపల్లి దాసే గౌడనపల్లి తదితర పంచాయతీలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నేర చరిత్ర కలిగిన అతను మడకశిర అభివృద్ధి చేయడానికి రాలేదని,డబ్బులు ఇచ్చి ఓట్లు వేపించుకొని మడకశిరను దోచుకోవడానికి వచ్చాడన్నారు. ఎలక్షన్ ముగిశాక తన ఊరికి పారిపోతాడన్నారు.10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో రఘువీరా రెడ్డి మడకశిరను ఎందుకు అభివృద్ధి చేయలేదని, అప్పుడు రైల్వే లైను గుర్తుకు రాలేదా అని విమర్శించారు. కరోనా వచ్చినప్పుడు రఘువీరా రెడ్డికి జనాలు గుర్తుకు రాలేదా,ఎలక్షన్ వచ్చినప్పుడు మాత్రమే రఘువీరా రెడ్డి ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు వస్తున్నాడని, టిడిపి పార్టీతో రఘువీరారెడ్డి కుమ్మక్కై టిడిపిని గెలిపించడానికే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను పోటీలో నిలబెట్టారని, ప్రజల సేవ చేయడానికి కాదని, మడకశిర అభివృద్ధి చేయడానికి కూడా కాదని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. వైయస్సార్సీపి పార్టీ తరపున మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈరలక్కప్ప అయిన నన్ను,హిందూపురం ఎంపీ అభ్యర్థి అయిన శాంతమ్మను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఒక్క రూపాయి లంచం తీసుకోనని,ప్రజలకు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈరలక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ అనంతరాజు, ఆనంద్ రంగారెడ్డి, డీలర్ నాగేంద్రప్ప, హర్షవర్ధన్ రెడ్డి, సర్పంచులు రంగప్ప, శివకుమార్, కృష్ణ, సరస్వతీ వెంకటస్వామి,రామలింగే గౌడ, తిమ్మరాయప్ప,హనుమంత రాయప్ప,దొక్కల పల్లి తిప్పేస్వామి,గిరీష్ గౌడ, మైలారప్ప, మాజీ డీలర్ మంజునాథ, లలితమ్మ,జయ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మంజునాథ, నందీష్,గోవా మూర్తి, మల్లికార్జున, నారాణి, ఈరన్నచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరికలు..



గాండ్లపెంట, మేజర్ న్యూస్ :మండలంలో పలువురు నాయకులు టిడిపిని వదిలి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే బిఎస్ మక్బుల్ హమ్మద్ సమక్షంలో వైఎస్ఆర్ సీపీలోకి చేరారు. గురువారం తుమ్మల బైలుకు చెంది న టిడిపి నాయకులు పురుషోత్తం, ఉపేంద్ర, నవీన్ కుమార్, లిఖిత్ కుమార్, పక్రుద్దీన్, వెంకట రమణ, రామచంద్ర, రమేష్, వెంకీ, బాబ్జాన్, చాంద్ భాషా, ప్రభాకర్, తాతం శ్రీనివాసులు, కదరప్ప, జిలాన్ భాషా, బాబు, మనో హర, వేమయ్యలతో పాటు మరో 40 కుటుంబాలు మండల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీని వీడి వైఎస్ఆర్సిపిలో చేరారు. వారికి కదిరి రూరల్ మండలం డీ.చెర్లోపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టిడిపిని గట్టెక్కించడం చంద్రబాబు, లోకేష్ ల చేతకాక పవన్ కళ్యాణ్ సాయంతో బిజెపి పంచన చేరారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీంద్రబాబు, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ, బుసున్న రవి కుమార్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయ కులు బి.రవీంద్ర నాయక్, రాజన్న, రామప్ప, ఈ.శ్రీరామ్ నాయక్, ఈ కృష్ణా నాయ క్, మురళి, అన్వర్ భాష, దస్తగిరి పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ నౌషాద్ ఆధ్వర్యంలో గురువారం కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ను కదిరి ఎమ్మెల్యేగా గెలిపిం చాలని కోరుతూ వైఎస్ ఆర్సిపి నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, డాక్టర్ బద్దల వెంకటరమణ మున్సిపల్ చైర్ పర్సన్ నజీమిన్నిసా సాదిక్ హాజరయ్యారు. వార్డు పరిధిలో ఇంటింటికి వెళ్లి ఈ నెల 13న జరగనున్న పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ గెలిపించాలని ఓటర్లను కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన సంక్షేమ పథకాల మేనిఫెస్టో సైతం ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో లీగల్ సెల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ లు ఇలాహీ షబ్బీర్, అమీర్, వైసిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పలువురు వైసిపి నాయకులు టిడిపిలోకి చేరిక



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కొ ట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. గురువారం పుట్టపర్తి లోని పల్లె రఘునాథ్ రెడ్డి కార్యాలయంలో కొట్లపల్లి గ్రామానికి చెందిన వాడ కుళ్ళయి రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బోయ వెంకటనారాయణ, కుర్రాకుల బాలప్ప తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారికి కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు ,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్లపల్లి నాయకులు తెలుగుదేశం యువ నాయకులు కంసల నారాయణస్వామి, మాజీ సర్పంచు రామసుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, రామయ్య, రామంజి, నేతమప్పు, తదితరులు పాల్గొన్నారు.

# మంచికి, చెడుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు..

## – కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** మరో 11 రోజులలో జరిగే ఎన్నికలు మంచికి..చెడుకు మధ్య జరిగే ఎన్నికలని ఓటర్లంతా మంచి చేయబోయే జగనన్ననే మరోసారి ఎన్నుకోవా లని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కోరారు. గురువారం మండల పరిధిలోని వెలిచలమల గ్రామంలో బోరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు గంటల నుంచి ఇంతటి ఎండలో కూర్చుని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. సంక్షేమ ప్రదాత సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ లేకపోతే ఎన్ని ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వచ్చిందో గత నెలలో పింఛన్లు అందుకున్న అవ్వ తాతలకు తెలుసన్నారు.పోయిన నెలలో అవ్వా తాతల ఇబ్బందులు చూసిన జగనన్న ఎన్నికల కమిషన్ అనుమతితో కొంతమంది వారి బ్యాం కు ఖాతాలలో, మరి కొంతమందికి ఇంటి వద్దనే పెన్షన్ అందేలా



చర్యలు చేపట్టారు. దాదాపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు కలిగిన ఎండాకాలంలో వృద్ధులు, వికలాం గులు ఎలాంటి ఇబ్బం దులు ఎదుర్కోకూ డదని మళ్లీ పింఛన్ ఇంటివద్దనే అందించే కార్యక్రమం జగనన్న చేశారన్నారు..టిడిపి నాయకులు మాదిరి పవన్ కళ్యాణ్ లాంటి సినిమా హీరోలను నమ్ముకోకుండా మా కార్యకర్తలే మా స్టార్ క్యాంపెనర్లుగా చెప్పు కునే జగనన్న కోసం మీతో పాటు మీ స్నేహితులు, బంధు వులందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్రభాస్కర్ రెడ్డి, సింగల్ విండో అధ్య క్ష్యుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, జడ్పీటీసీ బాలకృష్ణ నాయుడు, యువ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి, లీగల్ సేల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచ్ ఈశ్వర్ నాయక్, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు కన్వీనర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం

## – ఎన్.పి కుంట మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం – కందికుంటకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ విస్తృ తంగా ఎన్నికల ప్రచా రం చేపట్టారు. గురువారం నంబుల పూలకుంట మండలంలోని మరికొమ్మ దిన్నె, మండెం వారి పల్లి, ఎద్దులపల్లి, గంగి నాయునిపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఉధృతంగా చేపట్టారు. కందికుంటకు ఆయా గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇస్తూ టిడిపి శ్రేణులు పూల వర్షం కురిపించారు. ఇంటింటా తిరుగుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ.. సూపర్ సిక్స్ పథకాల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. మరో 11 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కందికుంట వెంకట ప్రసాద్ కోరారు. చంద్ర బాబుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని మరోసారి మోస పోకూ డదని కందికుంట ప్రజ లను కోరారు. అన్ని వర్గాల ప్రజలకు చంద్ర బాబు న్యాయం చేస్తారని ఈ సంద ర్భంగా కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కాగా టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారం ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు ఆయన వెంట కార్యకర్తలు నాయకులు ప్రభంజనంలా కదిలి వస్తున్నారు. గ్రామ గ్రామాన కందికుంట వెంకటప్రసాద్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల్లో మీ గెలుపు కోసం అండగా ఉంటామని కందికుంటకు



సైతం ప్రజలు భరోసా కల్పిస్తున్నారు. 11 రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కందికుంట వెంకటప్రసాద్ ప్రచార కార్యక్రమం మరింతగా ఉధృతంగా కొనసా గుతూ వస్తోంది. కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మరోసారి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఆశీర్వదించండి

## – ఎన్నికల ప్రచారంలో దుద్దుకుంట కిషన్ రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడంతోపాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందజేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తన యుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.గురువారం మండలం లోని తంగేడు గుంట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భం గా దుద్దుకుంట కిషన్ రెడ్డి పలు గ్రామాల్లో పర్యటించి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి గురించి వివరిస్తూ, అలాగే తన తండ్రి శ్రీధర్ రెడ్డిని మరొక మారు ఆశీర్వదించా లన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ మద్దె రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, నాయుడు, లక్ష్మిరెడ్డి, సర్పంచ్ భర్త రఫీ, స్థానిక నాయ కులు, పెద్ద బాబు స్వామి, మధు, ఎంపీటీసీ రమణయ్య, చింత వెంకటేశు, కిషోర్, బాబు, తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం..

# తెలుగుదేశం పార్టీకి పట్టం కడదాం

## – జేసీ అస్మిత్ రెడ్డిని గెలిపించండి – జెసి పవన్ కుమార్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం, తెలుగుదేశం పార్టీకి పట్టం కడుద్దామంటూ తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజల మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశం పార్టీ ఉమ్మడి కుటుంబం ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# సమసాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోండి..

## – జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : సమసాత్మక మైన పోలింగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశించారు. గురువారం పుట్టపర్తి మండలంలోని, నిడి మామిడి, రాచువారి పల్లి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల లో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరా తీశారు. ఆయా గ్రామాలలో గత ఎన్నికలలో తలెత్తిన ఘటనలను సమీక్షిం చారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. గత ఎన్నికలలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచు కుని ఈసారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల ను తరుచూ సందర్శించి ప్రజలకు భరోసా కలిగేలా కృషి చేయాల న్నారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లు గొడవలు సృష్టించే వారి పై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఎన్నికల వేళ అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు సిఐ రాగిరి రామయ్య, ఎస్సై కృష్ణమూర్తి సిబ్బంది ఉన్నారు.

# ఉబిచెర్లలో వైకాపా ఎన్నికల ప్రచారం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :సంక్షేమ సారథి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అని వైకాపా రాష్ట్ర నాయ కులు బత్తుల వెంకట రమణ అన్నారు.గురువారం మండల పరిధిలోని ఉబిచేర్ల లో జట్పిటీసి అనితా విశ్వనాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ముఖ్య అతిథిగా బత్తల హరి ప్రసాద్ విచ్చేసారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటా కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని అభ్యర్థించా రు. జట్పిటీసీ బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి కి గ్రామస్తులు అడు గునా నీరాజనం పలి కారు. డాక్టర్ బత్తల హరి ప్రసాద్ మాట్లా డుతూ రాష్ట్ర అభి వృద్ధి, సంక్షేమం కొరకు నిరంతరం ముఖ్య మంత్రి కృషి చేస్తు న్నన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరకి నేరుగా ఇంటివద్దనే అంది స్తున్న ఘనత మన జగనన్న దని, ఇలాంటి పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగ నన్న ను మల్లి ముఖ్య మంత్రి చేసుకునేలా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకీల డైరెక్టర్ దశరథ నాయుడు, జేసియస్ కన్వీనర్ సమీఉల్లా, మోహన్ రెడ్డి, నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ప్రత్యేక ప్రార్థనలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని గురువారం నగరం లోని జీసస్ నగర్ లో ఉన్న హెర్మోన్ చర్చిలో 70 మంది సంఘ కాపరులు 12 గంటల పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఉదయం 6 గంటలకు మొదలైన ఈ ప్రత్యేక ప్రార్థనలు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగాయి. రేవ. బెన్హర్ బాబు, రెవ. ఏ. ఐజయ్య, రేవ. నెహెమ్యా నాగరాజు, రేవ. యోషయా ఆధ్వర్యంలో పాస్టర్లు 2024 సార్వత్రిక ఎన్నికలు, ఏపీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలనీ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మనసే, తదితరులు పాల్గొన్నారు.

### నిర్భయంగా ఓటు వేయండి...

## స్వేచ్ఛాయుత పరిస్థితులు కల్పిస్తాం

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో బిఎస్ఎఫ్, ఏపీఎస్పీ 14 బెటాలియన్ %ꠘ% స్పెషల్ పార్టీ పోలీసులచే ఈరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల్లో జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో కొనసాగిన కవాతు నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును అర్హులైన ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పారదర్శక %ꠘ% ప్రశాంత ఎన్నికల నిర్వహణే మాలక్ష్యం అని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసికెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల వేళ... గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరించాలని ఎస్పీ పిలుపు ఇచ్చారు. స్థానిక అంబేద్కర్ నగర్ లో కాలనీవాసులతో మాట్లాడి ఓటు హక్కుపై చైతన్యం చేశారు. గౌసుల్ వారా వీధిలో ఉన్న మొరార్జీ మున్సిపల్ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని విజిట్ చేసి తగు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండీ ప్రారంభమై సుభాష్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, సంగమేష్ సర్కిల్, అంబేద్కర్ నగర్, మున్నానగర్, గాంధీబజార్, తాడిపత్రి బస్టాండు, తిలక్ రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, ఆర్ ఎఫ్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా తిరిగి క్లాక్ టవర్ వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, బిఎస్ఎఫ్ ధర్మేంద్రసింగ్, 14 బెటాలియన్ డీఎస్పీ వెంకటరెడ్డి, నగర సి.ఐ లు రెడ్డెప్ప, ధరణీకిశోర్, నారాయణరెడ్డి, సి.ఐ జయంత్ కుమార్ సింగ్ , బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు, 14 బెటాలియన్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు ,నగర పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం..

**- ఉమెన్స్ హాస్టల్‌లో షటిల్ కోర్టు ప్రారంభించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**



అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ వైద్య కళాశాలలోని బాలికల వసతి గృహంలో విద్యార్థులకు షటిల్ కోర్టును, టేబుల్ టెన్నిస్ కోర్టును ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ శంషాద్ బేగం, ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ లు డాక్టర్ సుచిత్ర శౌరి, డాక్టర్ వేముల సరోజ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ప్రతిరోజు మన దైనందిన జీవితంలో వ్యాయామం తప్పనిసరి కావాలని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం మానసిక దృఢత్వం కలుగుతాయని, వ్యాయామం శారీరకంగాను మానసికంగాను పెంపొందించుకోవ డానికి ఆటలు, యోగ ప్రణయామం లాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతిరోజు వీటిలో పాల్గొని మానసిక ఒత్తిడిని తగ్గించుకొని చదువులో మరింత మంచిగా కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అధికారం చేపట్టేది.. ఎన్డీఏ కూటమినే..

**- వైసీపీని ప్రజలు ఇంటికి సాగనంప డానికి సిద్ధమయ్యారు**
**- టిడిపి మేనిఫెస్టోను చూసి ప్రజలు సంతోషప డుతున్నారు**
**- ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**



కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి ప్రజాబలం, ప్రజా మద్దతు ఉందని... ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టడం ఖాయ మని.. అలాగే కదిరి నియోజక వర్గంలో టిడిపి జెండా ఎగుర వేయడం ఖాయమని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నా రు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం సాయం త్రం కదిరి పట్టణంలోని 9,10,11 వార్డుల పరి ధిలో ప్రధాన కార్య క్రమం నిర్వహిం చగా.. ప్రజల నుంచి అనుహ్య స్పందన వచ్చింది. ఆ అవార్డుల పరిధిలో ప్రచార కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ఈనెల 13న జరిగే పో లింగ్ కార్యక్రమంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు సైతం పాల్గొనడం జరిగింది. ఎన్డీఏ కూటమి ప్రకటించిన నూతన మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలను ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వివరించడం జరిగింది. టిడిపి మేనిఫెస్టో వివరిస్తుంటే ప్రజల సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన చంద్రబాబు తోనే సాధ్యమ వుతుందన్న నమ్మకం ప్రజల్లో కలుగుతోందని ఆయన తెలిపారు. ఇందుకు ఎన్డీఏ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోని అని వివరించారు. వైసీపీని రాష్ట్రం నుంచి తరిమి వేయడానికి ప్రజలు ఎప్పుడో సిద్ధమ య్యారని.. తామే గెలుస్తామని బీరాల పలకడం జరుగు తోందని.. అయితే వైసీపీని ప్రజలు ఎప్పుడో తిరస్కరిం చారని విషయాన్ని వైసిపి వారు మరచి పోయారని విమర్శిం చారు. ప్రజలు ఎప్పుడు జనంలో ఉంటే నాయకుడిని ఆదరిస్తారు తప్ప.. ఎన్నికల ఎప్పుడు వచ్చే నాయకులను పట్టించుకోరన్నారు. కాగా టిడిపి ఎమ్మెల్యే పార్టీ కందికుంట ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళు ండగా మహిళలు హారతుల పట్టి స్వాగతం పలికారు. ఆయన వెంట టిడిపి జన సైనికులు పెద్ద ఎత్తున తరలిరావడం తో ఫుల్ జోష్ గా ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ కార్య క్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పేదల తలరాతలు మార్చేలా వైసీపీ మేనిఫెస్టో..

**- ప్రజల మేలుకోరి జగన్ కే ఓటు వేద్దాం- మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గాల ప్రజల తల రాతలు మార్చేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిం చడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దిగువ, ఎగువ బత్తినివారి పల్లెలలో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని ఎన్నికల మ్యానిఫెస్టో పథకాలను వివరిస్తూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే మళ్లీ ఐదేళ్ల పాటు అన్ని పథకాలు మీ ఇంటి వద్దకే వస్తా యన్నారు. అందరికీ అనుకూలంగా ఉండే లా సీఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో విడు దల చేశారని ఆయన మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తారన్నారు. దీనికి నిదర్శనం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చిన తర్వాత 99 శాతం అమలు చేశారని తెలిపారు. అనంతరం వైఎస్ఆ ర్సిపి నాయకులు ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్ లు మాట్లా డుతూ నిరంతరం ప్రజల మేలుకోరే జగనన్నకే మన ఓటు వేద్దాం అన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి శాంతమ్మను, ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ లకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్ మోహన్ రెడ్డికి కానుకగా అందజేద్దామని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కన్వీనర్ బైక్ భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు నరసిం హారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు భక్తవత్సల రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీ కంట శ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, చిదానంద రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, జంగం రెడ్డి, రాందే శాయి, సర్పంచ్ కృష్ణారెడ్డి, కలాం, నిజాం, రఫీ మెకానిక్ పీరా, ప్రకాష్, శ్రీనివా సులు, డీలర్ నరసిం హులు, తిమ్మప్ప, బీరప్ప మబ్బు మో హన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, పూల శీన, వాల్మీకి సుధాకర, చంద్ర మోహన్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమం కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్రం లో ఇదే సంక్షేమం కొనసాగా లంటే జగన్మోహన్ రెడ్డి నీ రెండోసారి ముఖ్య మంత్రిగా గెలిపించా లని వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్ లింగాల లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొర్తికోట పంచాయతీలోనీ మంగదిన్నెపల్లె, తోడేళ్లగడ్డపల్లి, కొర్తికోట, తుమ్మల వారిపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో నిలిచి పోయారని ఈ ఎన్నికల్లో 175 స్థానా లలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయం అన్నారు. ప్రతిపక్ష పార్టీలో ప్రజాసంక్షేమం పక్కన పెట్టి పొత్తులు కుల సమీకరణలపై ఆధారపడి రాజకీ యాలు చేస్తున్నాయని విమర్శిం చారు. ప్రజ లందరూ కూటమి పార్టీ లను నమ్మే పరిస్థితిలో లేరన్నా రు. జగనన్న పాలన నిజాయితీ నిబద్ధతతో సాగిందని చంద్రబాబు పానులో మోసం వంచనతో జరిగిందన్నారు. జగన న్న ప్రజల పక్షాన నిలబ డితే ప్రతిపక్ష పార్టీలు పెత్తందారి పక్షాన నిలిచారన్నారు. వైయ స్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సమ యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చార న్నారు. కుల మతాల పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలు వంద శాతం అమలు చేశాకే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న శాంతమ్మ, ఎమ్మెల్యే పార్టీగా పోటీ చేస్తున్న మక్బూల్ అహ్మద్ లను ఫ్యాను గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ కౌసల్య హేమంత్ నాయుడు, సర్పంచ్ భర్త గంగప్ప నాయుడు, ఎంపీటీసీ ఆదినారాయణ, హేమ శేఖర్ రెడ్డి, వెంకట్రా మిరెడ్డి, వైసిపి యువ నాయకులు ప్రసాద్ నాయుడు, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్ నాయుడు, నాగ ముని, పుల్లారెడ్డి, రమణప్ప నాయుడు, జనా ర్దన్ నాయుడు, గణేష్ నాయుడు, శివరామకృష్ణ, సాగర్, శ్రీనివాసులు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.



# అమ్మ ఒడి - చదువుల బడి - దేవుని గుడి దైవ స్వరూపాలు

**- అమ్మ నాన్న గురువు భగవంతునితో సమానం.**
**- ఉచిత వేసవి బడి ప్రారంభోత్సవ పూజలో వక్తల ఉపన్యాసం**

హిందూపురం మేజర్ న్యూస్:-చదువు అన్ని మార్గాలకు దారని, చదువుకు మించిన సంపద లేదని, ఎన్ని కష్టాలెదురైనా చదువు కొనసాగించాలని సప్తగిరి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని శాంతినగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో నిర్వాహకులు కే. సాయికళ, కె.మాళప్ప ఆధ్వర్యంలో కీర్తిశేషులు నాగశేషుడు జ్ఞాపకార్థం అతని భార్య వై.కుల్లాయమ్మ ఆర్థిక సహాయంతో 26 వ ఉచిత వేసవి బడి ప్రారంభోత్సవ పూజలో ముఖ్య అతిథిగా ఈశ్వర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.అంతకు ముందు ఉచిత వేసవి బడి నిర్వాహకులు కె.సాయికళ - కె.మాళప్ప దంపతులు, ఎంసీ గంగాధర్, కె.శివారెడ్డి,డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, కె.రాజశేఖర్ చాంద్ భాషా, పాపిరెడ్డి చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన



గావించి లాంచనముగా ఉచిత వేసవి బడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మఒడి చదువుల బడి, దేవుని గుడి దైవ స్వరూపాలని, అమ్మ నాన్న గురువు భగవంతునితో సమానమని పేర్కొన్నారు.వేసవి సెలవులలో మురికివాడల పిల్లలు కోసం 26 యేళ్ళుగా ఉచిత వేసవి బడులను నిర్వహిస్తున్న కే.సాయికళ కే.మాళప్ప దంపతులను ఆయన అభినందించారు.

అంతే కాకుండా కంప్యూటర్,కరాటే, యోగ, డ్రాయింగ్,డాన్స్ ,సంగీతం,చక్కని దస్తూరి తదితర విద్యలలో తర్ఫీదిచ్చి పేద పిల్లలకు నెల రోజులు పాటు వేసవి సెలవులు ఎంతగానో ఉపయోగమన్నారు. దతలు రాజ్ కుమార్ ,ఓంకార్ రెడీమేడ్ దుస్తుల వ్యాపారులు ఓం ప్రకాష్ జగదీష్ సోదరులు విద్యార్థులకు తీపి వంటకాలతో కూడిన అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారి,మమత, సిరి, శ్రావ్య ,త్రిష, చిన్నారులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మూకుమ్మడిగా గ్రామ వాలంటీర్ల రాజీనామా..

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డీ హీరేహల్ మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామ సచివాలయం పరిధిలో పనిచేసే 14 మంది గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేసి ఎంపీడీవో రఘునాథ్ కి రాజీనామా లెటర్లును వాలంటీర్స్ అందజేశారు. గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్న కోసం పనిచేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని అలాగే రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మెట్టు గోవింద్ రెడ్డిని మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. రాజీనామా చేసిన వాలంటీర్లు మహేష్, మల్లికార్జున. అది బసప్ప, పంపతి, సురేష్, శివమూర్తి, లోకేష్, మల్లేష్, మారుతి, సౌజన్య, వన్నూరమ్మ, కమలమ్మ, దుర్గేశ్వరి, సులోచన రాజీనామా చేశారు.

## దోనిముక్కల గ్రామంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించిన గుమ్మనూరు శ్రీనివాసులు

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన(ఎన్డీఏ) ఉమ్మడి



పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు నియోజకవర్గం దోనిముక్కుల గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పేద ప్రజలు అనేకరకాల ఇబ్బందులకు గురయ్యారని నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు తరలిపోవడం మనం చూసామని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వస్తే ఈ రాష్ట్రాన్ని అమ్మేస్తాడని కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంని గెలిపించాలని దోనిముక్కుల ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దోనిముక్కుల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసేన, బిజెపి నాయకులు రామయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మునూరు వెంకటేష్, కెసి రామాంజనేయులు, జడ్పీటీసీ కదిరెప్ప, చాయపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి, బండారి శివ, వాల్మీకి సతీష్, బొట్టుకుల్లాయప్ప రామన్న చౌదరి, పాతకోచెరువు ఎస్ గోపాల్, మరియు టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుడు శెట్టూరు అబ్దుల్లాతో పాటు 53 కుటుంబాలు టీడీపీలో చేరిక

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అననంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు అబ్దుల్లాతో పాటు మరో 53 కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్టికి మద్దతుగా అభివృద్ధి చేయగల సమర్థుడు అన్న నమ్మకంతో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన అబ్దుల్లా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఉషా శ్రీ చరణ్ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి చేయకపోగా, ఉన్నా నాయకులపై కేసులు పెట్టి వైసీపీ పార్టీని భ్రష్టు పట్టించిందని, ఇక్కడ రఘువీరా రెడ్డి తరువాత అంత అభివృద్ధి చేయగల సమర్థుడు అమిలినేని సురేంద్ర బాబు అని తాము తెలుగుదేశం పార్టీలోకి చేరామన్నారు.